ఆయుర్వేదవైద్యశిఖామణి
సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం,
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 300 విధములు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

316579

ఆరోగ్యమందిరము
సర్కస్ సుమైదానము
గవర్నరుపేట, బెజవాడ.
శ్రీ డాక్టరు లక్ష్మీపతిగారు ఈ నెల 24, 27, 28, 29, 30, 31 తేదీలలో బెజవాడలో రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.
బెజవాడ, 17-12.46. } సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 21st December 1946 No. 222 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

"రాష్ట్రవర్గీకరణ అసంభవమని కాంగ్రెస్‌ను హామీకోరండి"

ప్రజాపరిషత్తు తయారుచేసిన రాజ్యాంగం నిరాకరిస్తే విప్లవంతప్పదు

ఇప్పట్నుంచే సన్నాహాలకు దిగండని ప్రజలకు జయప్రకాశ్ హెచ్చరిక

బెనారస్, డిసెంబరు 18: కాంగ్రెసు సోషలిస్టు నాయకుడన్నూ కార్యదర్శి పళ్ళకన్నూ అయిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు నేడిక్కడ జరిగిన ఒక మహాజన సమావేశంలో ఈ పనస్తిస్తూ బ్రిటిషు ప్రభుత్వం ప్రజాపరిషత్తు రచించిన రాజ్యాంగాన్ని నిరాకరించవలసి వస్తే దేశమందొక బ్రహ్మాండమైన విప్లవాన్ని ప్రారంభించవలసి ఉంటుందని బాహాటంగా ప్రకటించారు.

జయప్రకాశ్ నారాయణ్ విప్లవంలో ప్రజలు సరిచేయవలసిన కార్యక్రమాన్ని కూడా నిర్దేశించాడు. అహింసావాక్యానికి కట్టుబడి ఉండికూడా, కాంగ్రెసు యుద్ధ సమయంలో, బ్రిటిషు రాజప్రతినిధి క్రింద కేవలము నామమాత్రమైనటువంటి జాతీయ ప్రభుత్వం కోసం, జర్మన్లను జపానీయులను వధించడానికి సమ్మతించిందనీ, కాబట్టి ఈ రాష్ట్రాన్ని తాను సూచించిన విప్లవ కార్యక్రమం కాంగ్రెసు అహింసావాక్యానికి ఏమాత్రమూ విరుద్ధంకాదనీ, జయప్రకాశ్ నారాయణ్ గారు నొక్కి చెప్పారు.

భారతదేశమందలి ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించిన్నీ, బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవల కావించిన ప్రకటన గురించిన్నీ ప్రస్తావించి, ప్రజాపరిషత్తు కావించిన నిర్ణయాలను బ్రిటిషుప్రభుత్వం ఆమోదించని పక్షంలో, స్వాతంత్ర్య సాధనకై సమరము సాగించుటవిన భారతదేశమునకు మార్గాంతరములేదని విస్పష్టం చేశాడు.

మన స్వాతంత్ర్యోద్యమాన్ని దేశమందలి వివిధ వర్గాలమధ్య ఒక గృహకలహంగా పరిణమింపజేయడానికి బ్రిటిషు ప్రభుత్వం కృషిచేస్తున్నదనీ, 'విభజించి పాలించు' అనే సూత్రాన్ని మనసులో ఉంచుకొని బ్రిటిషుప్రభుత్వం నడుపుతున్న ఈ తంత్రాంగంలో, వీరువారికి చక్కని పరికరంగా ఉపయోగపడుతున్నదనీ, జయప్రకాశ్ అన్నాడు. బెంగాలులోని హిందువులకూ బీహారులోని ముస్లింలకూ బ్రిటిషువారే అసలు శత్రువులు. బెంగాలు బీహారు దురంతాలకు ప్రతీకారం మనలో మనం జరుపుకొనవలసిన పట్టి ఆ వివేకం; ఇందువల్ల మనం బ్రిటిష్ వారికే దోహదం చేసినవారమౌతాము.

స్వదేశసంస్థానాలలో ప్రజామండలులను పూర్తిగా అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. రాజకీయ శాఖాధిపతియైన రాజప్రతినిధి ప్రోద్బల ప్రోత్సాహాలు లేనిదే, సంస్థానాధిపతులు ఇటువంటి పనులు చేయడానికి సాహసించలేరని నా అభిప్రాయం. రాష్ట్రప్రజలను విభజించి పాలించడానికిన్నీ, సంస్థానాలలో ప్రజోద్యమాలను అణచివేయడానికిన్నీ బ్రిటిష్‌వారు చేస్తున్న ఈ యత్నాలన్నింటినీ భగ్నం చేయడానికి విప్లవ మొక్కటే సాధనోపాయం. కాబట్టి, దేశవ్యాప్తమైన ఒక మహా విప్లవానికి ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభించవలసిందని ప్రజలందరికీ నా సలహా."

రానున్న విప్లవముయొక్క స్వరూపాన్ని వర్ణిస్తూ మన మీ పర్యాయం చేయవలసిన పని తండోపతండాలుగా జైళ్లకు వెళ్లడం కాదనీ, మనము అరెస్టు అవడం బదులు మన శత్రువులనే అరెస్టు చేయడానికి తగినంత శక్తి సామర్థ్యాలు మనకిప్పుడు చేకూరినవనీ జయప్రకాశ్ చెప్పాడు.

"రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలను బ్రిటిషు ప్రభుత్వం నిరాకరించిన మీదట మనం విప్లవమును ప్రారంభించినట్లయితే,

(2-వ పేజీ చూడుడు)

భారతసమస్యా పరిష్కారం

పెన్నర్ బ్రాక్వే ప్రసంగం

లండన్, డిసెంబరు 18: "నెహ్రూ ఒక మహాపురుషుడు; ఒక మహానాయకుడు; రాజ్యాంగపరిషత్తులో అతడు అవలంబించిన వైఖరి, ప్రపంచ రాజకీయాలలో నేడు భారతదేశం అందుకున్న హోదాకు అనుగుణమైన మహోత్కృష్టంగా ఉన్నది." అని భారతదేశానికి ఆస్ట్రేలియాకు ఫెన్నర్ బ్రాక్వే ఇవాళ యు. పి. ఐ. విలేఖరితో ప్రసంగిస్తూ అన్నాడు.

"భారతజాతీయతను ఇంగ్లీషువారు నిర్లక్ష్యం చేయగల రోజులు పోయినవి భారత స్వాతంత్ర్యం విషయమై తమ అభిప్రాయమేమిటో అసందిగ్ధంగా ప్రకటించవలసిన సమయం వచ్చింది హిందూ ముస్లిం సమస్య భారతదేశముయొక్క ఆంతరంగికసమస్య అనీ, దీనిని భారతీయులే పరిష్కరించుకొనవలసి వుంటుందనీ, నేను మొదట్నుంచీ చెబుతూ వచ్చాను. ఇది బ్రిటిషువారు జోక్యం చేసుకోవంగల్ల సెరవేరే పనికాదు.

భారతసమస్యా పరిష్కారం రెండు విధాలుగా జరగడానికి అవకాశమున్నది. ఒకటి రాజ్యాంగ పరిషత్తు అసలు కార్యకలాపాలకు పూనుకొనేలోపుగా ఆనగా వసంతఋతువుకు పూర్వం లీగు కాంగ్రెసులకు రాయబారాలు జరిగి ఉభయులకు సమాధానం కుదరవచ్చును. లేదా ప్రజాపరిషత్తు తయారుచేసే రాజ్యాంగము అల్పసంఖ్యాక వర్గాలయినా ముస్లింలయినా ఉభయుల శ్రేయస్సునూ దృష్టిలో ఉంచుకొని న్యాయంగా తయారుచేయబడినదైనట్లయితే దానిని తిరస్కరించడానికి వీలులేకపోవచ్చును. బ్రిటిష్ ప్రభుత్వం ఈ రాజ్యాంగమును విధిగా ఆమోదించవలసి రావచ్చును. ఇలా జరగడానికే ఎక్కువ అవకాశమున్నదని నా అభిప్రాయం."

తాను స్వతంత్ర కార్మికపక్షం విడిచి కార్మికపక్షంలో చేరినప్పటికీన్నీ, తాను ఎప్పటిలాగా భారతదేశం పక్షానే ఉంటానని తన అభిప్రాయాలు ఇదివల్ల మారవనీ, ఫెన్నర్ బ్రాక్వే అన్నాడు.

మద్రాసు అసెంబ్లీ

చెన్నపురి, డిసెంబర్ 20: మదరాసు మంత్రులలో ప్రస్తుతం నగరంలో పున్నవారు ముగ్గురిమంది (కథాని ప్రకాశంగారు, శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు, శ్రీ కరుణాకరగారు నగరంలో లేరు. శ్రీ బి. శీరాస్వామిగారు అస్వస్థతగా వున్నారు.) నేడు స్పీకరుతో సమావేశమై మద్రాసు అసెంబ్లీని ఎప్పుడు సమావేశపరచాలనే విషయాన్ని చర్చించారు.

నా అహింస ఈనాడొక అగ్నిపరీక్షకు గురియైంది

ప్రార్థన సమావేశంలో మహాత్ముని ప్రకటన

శ్రీరాంపూరు, డిసెంబరు 18: "నా అహింస ఈనాడు ఒక అగ్నిపరీక్ష నెదుర్కొంటోంది. నా అహింసకు ఆచరణలో పెట్టడానికో లేకపోతే శాంతిస్థాపనా యత్నంలో మరణించడానికో నేను యీ నౌఖాలీకి వచ్చాను" అని నిన్నటి ప్రార్థన సమావేశంలో మహాత్మాగాంధీ ఉద్ఘాటించాడు.

"ప్రజలు నన్ను "మహాత్మా" అని పిలుస్తారు. కాని నాకు నేను మహాత్ముణ్ణని యెన్నడు అనుకోలేదని, వారికి నేను చెబుతున్నాను. నేను గూడా అందరివలె సామాన్య మానవుణ్ణే. దరిద్రులు బాధపడుతుంటే, చూచి నా హృదయం వాపోయేది. నేను ఒక సాధారణ మానవ నేనకుడను. 78 యేండ్ల వయసుగలిగిన నా బోటి వుదివర్గు అహింసను ఆచరించగలగుతుంటే, యితరులెందుకు చేయలేరు.

ప్రేక్షకులకు అసఫాలీని పరిచయం చేస్తూ, వీరంతా స్వాతంత్ర్య ఆవరణలో పరిపక్వపరిచి ఉన్నారని మహాత్ముడన్నాడు తాత్కాలిక ప్రభుత్వంతరపున అసఫాలీ అమెరికాకు రాయబారిగా వెడుతున్నాడని మహాత్ముడు తెలియజేశాడు.

గ్రామాల్లో తన పర్యాటనగురించి మాట్లాడుతూ, ఆరోగ్యం మరుగుపడగానే యీ పర్యటన ప్రారంభిస్తానని గాంధీజీ అన్నాడు.

భారతదేశంలో హిందూ సామ్రాజ్యం

మధ్యప్రాచ్యంలో ప్రమాదకరమని జిన్నా ప్రచారం

కైరో, డిసెంబరు 19: 'హిందూ సామ్రాజ్యము స్థాపించుప్రయత్నము సఫలమైన యెడల నది మధ్య ప్రాచ్యమునకు ఉపద్రవకారిగానుండును. ఈ హిందూ సామ్రాజ్యము బ్రిటిష్ సామ్రాజ్య తత్వము కంటె అనర్థదాయకమైనదిగానుండును' అని ముస్లిమ్ లీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నాగారు పత్రికావిలేఖరులతో ముచ్చటించుచు చెప్పిరి 'ముస్లిముల లక్ష్యమగు పాకిస్థానను సాధించుటకు ఏ సైన్యపైనను, బ్రిటిషుపైనగాని, కాంగ్రెస్ పార్టీతో ఒడంబడిక చేసికొనుటపైనగాని ఆధారపడియుండలేదు.' అని ఆతడనెను.

పాకిస్థాను సిద్ధించినయెడల దానికిని బ్రిటనుకును సంబంధము లెట్టివిగానుండునని యడుగగా 'బ్రిటిషు ప్రాబల్యత రక్షకత్వములిందు పాకిస్థానను వుండజాలదు. పాకిస్థాను స్వతంత్రమగా నుండవలెను. ఐ ప్పటికి అది బ్రిటిషు కామన్ వెల్త్‌లో నంతర్భాగముగా నుండును' అని జిన్నాగారనిరి.

ఇక్కడ నున్న అధికారులతోను, మహమ్మదీయ నాయకులతోను ఆయన గావించియుండిన సంభాషణలవిషయమై ప్రశ్నింపగా హిందూ మహమ్మదీయ సంబంధములను అరగాహన చేసికొనుటలో వారత్యంత శ్రద్ధ కనబరిచిరని, మహమ్మదీయుల ఉద్యమము యెడల వారు సానుభూతి వెల్లడించిరని జిన్నాగారు చెప్పుచు యిట్లనిరి. 'హిందూ సామ్రాజ్యము మధ్యప్రాచ్యమునకు ఉపద్రవకారియగునని వారితో నేను చెప్పితిని. జాతి రంగు విచక్షణ లేకుండా స్వాతంత్ర్యమునకై పోరాడుచున్న అన్ని జాతులవారికి పాకిస్థాను తోడ్పడునని వారికి నేను హామీ యొసంగితిని.'

భారతదేశములో మహమ్మదీయులు హిందువులనుండి వేరుపడగోరుచున్నారు. ఈజిప్టు సూడాన్‌తో ఏకము కాగోరుచున్నది. ఇందు విషయమై మీ భావము లేమి అని ప్రశ్నింపగా ఈరెంటికిని యెట్టి పోలిక లేదని జిన్నాగారనిరి.

ఐక్యభారతదేశాన్ని అంగీకరిస్తేనే లీగ్‌కు పరిషత్తులో ప్రవేశార్హత

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌గారి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19: రాజ్యాంగ పరిషత్తు పండిట్ నెహ్రూ తీర్మానాన్ని చర్చించడానికి తిరిగి ఈ రోజు సమావేశమైనప్పుడు ఈ ప్రథమ సమావేశమును ఏమైనా సామరస్యంతో ముగించి వేయాలని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌గారు సూచించారు.

నేటి చర్చను బెంగాల్ కమ్యూనిస్టు సభ్యుడు సోమనాథ్ లాహిరీ ప్రారంభించాడు. ఈయన మాట్లాడుతూ ఉన్నంతసేపూ, సభ్యులు అడ్డుప్రశ్నలు వేస్తూనే వచ్చారు. సంస్థానాధీశ్వరులు రాజ్యాంగ పరిషత్తులోకివచ్చి ధనిమ్మన్నాభారత స్వరూపాన్ని విచలనం చేయరాదని వీరు హెచ్చరించారు. ముస్లింలీగు వచ్చి చేరినా పరిషత్తు తన సమస్యలు పరిష్కరించుకోగలదా అనే సందేహం వెలిబుచ్చారు. ప్రత్యేక నియోజకవర్గాల ఇబ్బందులను తొలగించడానికి బామాషా ప్రాతినిధ్యం పద్ధతిని ఎన్నికలు జరపాలని సూచించారు.

పండిట్ నెహ్రూ తీర్మానానికి అనుకూలంగానూ, డా॥ జయకర్ సవరణకు ప్రతికూలంగానూ మాటలాడుతూ సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ గారు ఈ తీర్మానంలో లీగ్‌కుగాని సంస్థానాలకు గాని ఆక్షేపణీయంగా ఉండేదేమీ లేదన్నారు. లీగ్ వారూ, సంస్థానాలవారూ మంత్రిత్రయ మే 16 వ తేదీ ప్రకటనలో తెలుపబడిన ఐక్యభారత దేశమును ఏకభారత సమితి అంగీకరిస్తేగాని వారి పరిషత్తు కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగాదని వాదించారు "ఈ తీర్మానంలో చెప్పబడిన లక్ష్యాలు బ్రిటిషు మంత్రిత్రయంవారి ప్రకటనలోనే ఉన్నవన్నారు. భారతదేశం తనస్వాతంత్ర్యాన్ని పొందడమే తమలక్ష్యంగా బ్రిటిషుప్రభుత్వం ప్రకటించింది. ఈ లక్ష్యాన్ని అంగీకరించనివారెవ్వరికీ ఈ పరిషత్తులో స్థానం లేదు. ముస్లింలీగువారు తామూ స్వతంత్ర భారతదేశమునే కోరుతూ ఉన్నామని చెప్పారు. లీగువారి పాకిస్థాను కోరికకు అనుకూలంగా కొంత వాదబలం ఉండవచ్చు. కాని అంతత్రయం ఏకభారతదేశస్థాపనే తమ లక్ష్యం అని ప్రకటించెను. ఈ లక్ష్యాన్ని ఆమోదించినవారే లీగువారు ఈ పరిషత్తులో పాల్గొనగలరు.

"భారతదేశం రిపబ్లిక్ అని ప్రకటించడానికి కొందరికి అభ్యంతరాలు వున్నట్లు కన్పిస్తున్నది. భారతదేశం రిపబ్లిక్ అయినా, బ్రిటిషు కామన్వెల్త్‌లో చేరి ఉండవచ్చు. అందుకు ఆక్షేపణ ఏమీ లేదు.

"అధికారం ప్రజలనుండే సంక్రమిం

(2వ పేజీ చూడుడు)

సిక్కు ప్రతినిధులకు గాంధిజీ సలహా

'హామీలేనిపక్షంలో సిక్కులు పరిషత్తులో పాల్గొనడంమానివేయాలి'

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 18: అస్సాం ప్రధాని గోపీచంద్ భార్గవాయ్ గారికి, సిక్కు నాయకులకు గాంధీజీవారిన రెండు ఉత్తరాలవల్లనూ, రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో డాక్టర్ అంబేద్కర్ మొన్న 17-వ తేదీన చేసిన ఉపన్యాసంవల్లనూ పరిస్థితి పూర్తిగా మారిపోయింది రాజ్యాంగపరిషత్తు ఉన్నతస్థాయిని నిర్వహిస్తూ పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానంపై ఇక జరగవలసిన చర్చను పరిషత్తు జనవరి 20, తేదీ సమావేశానికి వాయిదా వేయండి. ఇక్కడ రాష్ట్రవర్గీకరణ సమస్యపై ఏ విధమైన పరిష్కారం కాదు. విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు ఫెడరల్ కోర్టుకు దాఖలుచేయవలసిందని కూడా స్పష్టంగా తేల్చి చెప్పారు.

ఫెడరల్ కోర్టువారు ఒకతీర్పు ఇచ్చినప్పటికీ అది తమకు ఏవిధంగానూ బాధించదనీ, దానికి తాము కట్టుబడి వుండవలసిన అగత్యంలేదనీ బ్రిటిషుప్రభుత్వమువారూ, జిన్నాగారు స్పష్టంగా చెప్పేవున్నారు. గాంధీజీ సలహాప్రకారం అస్సాం ప్రతినిధులు, సిక్కుప్రతినిధులుకూడా ఈ విషయంలో అతి పట్టుదలగా వున్నారు.



ఇట్టి పరిస్థితులలో ఈ వివాదగ్రస్తమైన సమస్యను ఫెడరల్ కోర్టులో పెట్టినప్పటికి నిరుపయోగమేనని చాలామంది అభిప్రాయపడుతున్నారు ఫెడరల్ కోర్టుఇచ్చే తీర్పుకు మేము కట్టుబడివుండమనిచేప్పేమేము కట్టుబడివుండమనివివిధ పక్షాలవారూ స్పష్టముగా ప్రకటించిన తర్వాత, ఫెడరల్ కోర్టు ఈ సమస్యను గురించి ఆలోచించడానికి సమ్మతిస్తుందా అన్నది అత్యంత సందేహాస్పదమైన విషయం.

మొత్తం మీద రాజ్యాంగపరిషత్తు అతి క్లిష్టమైన పరిస్థితికే వచ్చింది.



ముస్లింలీగు ప్రతినిధులు కూడా వచ్చి చర్చలలో పాల్గొనేనేగాని, రాజ్యాంగ పరిషత్తు సెక్షను సమావేశం కావడానికి వీలు లేదు. బ్రిటిషు ప్రభుత్వం డిసెంబరు 6 వ తేదీన ప్రకటించిన అన్వయాన్ని కాంగ్రెసు అతి అసంతృప్తిగా ఒప్పుకుంటేనేగాని ముస్లింలీగు ప్రతినిధులు పరిషత్తుకు హాజరుకావడం సంభవంకాదని జిన్నా లండన్‌లో వుండగానే ప్రకటించాడు కాంగ్రెసువారు ఈ హామీ ఇచ్చినా, లీగువారు చేరుతారో, లేదో చెప్పలేము.

రాజ్యాంగపరిషత్తులో మొత్తంమీద సంపూర్ణ ప్రతిష్టంభన ఏర్పడినట్లే కనిపిస్తున్నది ఏ విధమైన రాష్ట్ర వర్గీకరణకు తాము ఎన్నటికి సమ్మతించబోవడం లేదని కాంగ్రెస్ చేత స్పష్టమైన ప్రకటన చేయించుకొని, హామీ తీసుకోండని గాంధిజీ సిక్కులకు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది ఇట్టి హామీ చేకూరకపోతే, పరిషత్తు సమావేశ నుంచి బయటికి వచ్చివేయండని కూడా మహాత్ముడు వారికి హితవు చెప్పాడట.

కాంగ్రెస్ పై తిరుగుబాటు సాగించడం ఏవిధంగానూ అపకృతి కాదనీ, తాను అనేకసార్లు అట్టి తిరుగుబాటును సాగించివున్నానని కూడా గాంధిజీ సిక్కులకు వ్రాసితే ఉత్తరంలో తెలియజేశాడని వినవస్తున్నది.

ఫెడరల్ కోర్టు తీర్పును కోరడం మంచిదనే వారిసంఖ్యే ఎక్కువ

కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో వాదోపవాదాలు

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 19: రాష్ట్రవర్గీకరణ అన్వయాన్ని గురించి ఫెడరల్ కోర్టుకు దాఖలుచేయడమా మానడమా అనే విషయంలో కాంగ్రెస్‌వర్గాల అభిప్రాయ భేదాలు స్పష్టంగా గోచరిస్తున్నవి. బ్రిటిష్ ప్రభుత్వం తమ అన్వయాన్ని స్పష్టపరుస్తూ చేసిన ప్రకటనను ఆమోదించడానికిగాని, ఆమోదించకపోవడానికిగాని, లేదా, ఈ విషయాన్ని ఫెడరల్ కోర్టుకు దాఖలుచేయడానికి రాజ్యాంగపరిషత్తుకు సర్వాధికారం వున్నదని కొందరు సభ్యులు ఖచ్చితంగా వాదిస్తున్నారు. ఇలా టిఅధికారం ఫెడరల్ కోర్టుకు వున్నదని మరికొందరి వాదన. బ్రిటిషు ప్రభుత్వం మొన్న డిసెంబరు 6 వ తేదీన చేసిన ప్రకటనను రాజ్యాంగ పరిషత్తు ఖాతరీచేయకుండా, తన కార్యకలాపాన్ని తాను యథేచ్ఛగా సాగించడం అవసరమని ఇంకా కొందరు అభిప్రాయం. మే 16-వ తేదీన అమాత్యత్రయంచేసిన ప్రకటనకుమాత్రమేరాజ్యాంగపరిషత్తుగట్టుబడివుండాలనీ, పరిషత్తు పాటించవలసింది ఆ ఒక్క ప్రకటనను మాత్రమేనని వీరు వాదించి తమ అభిప్రాయాన్ని బలపరుచుకుంటున్నారు.

మే 16 వ తేదీ ప్రకటనమీద ఏదైనా భేదాభిప్రాయాలు వచ్చినట్లయితే, వాటిని ఫెడరల్ కోర్టు తీర్పుకు పెట్టవచ్చునని తెలుపుచున్నారు. వివిధ వర్గాల ఏకాభిప్రాయంతో మే 16 వ తేదీ ప్రకటనకైతేం మార్పుకోడానికి వీలున్నదనికూడా చెబుతున్నారు.

రాజ్యాంగపరిషత్తుకు సిక్కు ప్రతినిధుల ఎన్నిక జరగడానికిపూర్వం వైస్రాయి వేవల్ సిక్కు నాయకులతో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలలో సైతం ఈ విషయాన్నే స్పష్టంగా తెలిపివున్నాడని కూడా వీరు ఉదాహరణ ఇస్తున్నారు.

మే 16 వ తేదీ ప్రకటనలోని ఏ అంశాన్నీ తీసివేయడానికిగాని, దాని లోకొత్త అంశాన్ని చేర్చడానికిగాని తనకు ఏ విధమైన అధికారమూ లేదని వైస్రాయి ఆ ఉత్తరాలలో స్పష్టపరచిన సంగతి జ్ఞప్తికి తెస్తున్నారు.

బాధ్యతాయుతమైన ప్రముఖులే ఈ విధంగా స్పష్టపరిచి వుండగా బ్రిటిషు ప్రభుత్వం మొన్న డిసెంబరు 6 వ తేదీన ఇట్టి ప్రకటనచేసి కొత్త అంశాన్ని కలపబూనుకోవడం అతికుతంత్రంతో కూడుకున్న విషయమేనని వీరు ఖండితంగా అభిప్రాయపడుతున్నారు. పరిషత్తు సెక్షన్ సమావేశంలో రాష్ట్రవర్గీకరణపై ఏవిధంగా వోట్లు తీసుకోవలసిందీ బ్రిటిషు ప్రభుత్వము ఇప్పుడు సూచించ పూనుకుంటున్నది. ఇది మే 16 వ తేదీ ప్రకటనకు పూర్తిగా విరుద్ధమని ఈ దృష్టిగలవారు దృఢంగా వాదిస్తున్నారు.

బ్రిటిషు ప్రభుత్వంవారు ఇప్పుడు చెబుతున్న అన్వయాన్ని వారించినట్లయితే, బలవంతాన రాష్ట్రవర్గీకరణ చేయవలసిన దుర్గతిపడుతుంది. తమ తమ రాజ్యాంగాలను తయారు చేసుకోవడంలో రాష్ట్ర స్వాతంత్ర్యాధికారాలకే నీళ్లు వదలవలసిన పరిస్థితి ఏర్పడదా అని ప్రశ్నిస్తున్నారు.

ప్రతి వర్గంలోనూ ఒక్కొక్క ప్రతినిధి వోటునే తీసుకున్నప్పటికీ, అప్పుడు మెజార్టీ నిర్ణయం రాష్ట్రప్రతినిధుల వాంఛకు ప్రతికూలంగా పరిణమించినట్లయితే, అప్పటికి తమ రాజ్యాంగాలను తామే తయారుచేసుకునే హక్కును రాష్ట్రాలు

(2 వ పేజీ చూడుడు)

వర్గీకరణనుసరిహద్దురాష్ట్రం అంగీకరింపదు

ప్రధాని డా॥ ఖాన్ సాహెబ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20: రాష్ట్రముల వర్గీకరణమును సరిహద్దురాష్ట్రం అంగీకరిస్తుందనీ, ఇతరులు తయారుచేసే రాష్ట్ర రాజ్యాంగాన్ని తమ రాష్ట్రంవారు ఆమోదించరనీ, సరిహద్దు ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్ నేడిచట పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రకటించాడు.

"మా రాష్ట్రం ఒకవర్గంలో చేరడమా చేరకపోవడమా అనే విషయాన్ని తేల్చవలసిన వారు రాజ్యాంగ పరిషత్తుకు మా రాష్ట్ర ప్రతినిధులుగా ఎన్నికైనవారే. అంటే మా రాష్ట్ర ప్రజలన్నమాట ఈ విషయం మీద రాష్ట్రంలో ఉన్నవారే జనులందరి అభిప్రాయాన్నీ తెలుసుకొని ఆ ప్రకారం చేయడం సరిఅయిన మార్గం మా రాష్ట్ర వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్ని మేము సహింపము. మాకు సంబంధం లేనివర్గం ఒకటి ఒక రాజ్యాంగాన్ని తయారుచేసి మా రాష్ట్రంపై అమలు జరుప ప్రయత్నిస్తే మేము సహింపము."

కేంద్ర ప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ పిలవనంపగా డాక్టర్ ఖాన్ సాహెబ్ ఇక్కడకు వచ్చారు వీరు తిరిగి ఈ సాయంకాలం పెషావర్ వెళ్లిపోతూ ఉన్నారు.

నోటీసు

తెనాలి డి॥ మున్సుఫుకోర్టులో
O. P. 48/46.

పిటిషనర్లు 1. కనుపర్తిపూడి ధనలక్ష్మి, 2. తాళ్ళ భావనారాయణ, మైనర్లు అయినందున సంరక్షకుడు కొల్లిపర సుబ్బారాయుడు.

ఇందుమూలమున యావన్మంది కి తెలియచేయునదేమనగా:-1-వ పిటిషనరుకు భర్తయున్నూ, 2-వ పిటిషనరుకు తండ్రియున్నూ అయిన లేటు కనుపర్తిపూడి మల్లిఖార్జునరావు పేరు 2000 లుకు జారీ చేయబడిన నెం. 22765 రు పాలసీ బట్టి 'ది జాతీయనల్ జనరల్ ఇన్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్' వారిచే నంచి రావలసిన మొత్తములు బట్టుకొనుటకు తమ పేర సక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించమని 1925 వ సంవత్సరపు ది ఇండియన్ సక్సెషన్ యాక్టు యొక్క X పార్టు ప్రకారం పిటిషనర్లు దాఖలు చేసికొనిన పై నెంబరు పిటిషన్ యున్నూ, సదరు పిటిషన్ దాఖలుచేయుటకు, గార్డియన్ వార్డ్సు యాక్టు క్రింద అవసరమగు చర్యలు అవసరము లేకుండా మినహాయించవలసినదిగా పిటిషనర్లు I. A. 1313/46 క్రింద దాఖలుచేసుకొనిన పిటిషన్ యున్నూ ది 4-1-1947 ఆక్షేపణల నిమిత్తం వాయిదా వేయబడియున్నది. గనుక ఆక్షేపణలు గలవారు సదరు లేదిన పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవలెను.

తెనాలి, 15-11-46. (సం) పి. విశ్వనాథశాస్త్రి, పిటిషనర్ల తరఫు అడ్వకేటు.

నోటీసు

తెనాలి డి॥ మున్సుఫుకోర్టులో
O. P. 42/46.

పిటిషనర్లు 1. అత్తలూరి రాజమ్మ, 2. ఈ సత్యనారాయణ, 3 ఈ సీతారాము నంద్రావు, 4. ఈ హరినారాయణ, 2, 3 4 పిటిషనర్లు మైనర్లు అయినందున సంరక్షకురాలు తల్లి 1-వ పిటిషనరు.

ఇందుమూలమున యావన్మంది కి తెలియచేయునదేమనగా:-1-వ పిటిషనరుకు భర్తయున్నూ, 2,3,4 పిటిషనరులకు తండ్రియున్నూ అయిన లేటు అత్తలూరి శ్రీరాములు పేరు 1000 లుకు జారీచేయబడిన నెం. 177264 రు పాలసీని బట్టిన్నీ, రు 1000 లుకు జారీచేయబడిన నెం. 194106 రు పాలసీని బట్టిన్నీ, 'ది నేషనల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, కలకత్తా' వారి నుంచి రావలసిన మొత్తములు బట్టుకొనుటకు తమ పేర సక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించమని 1925 వ సంవత్సరపు ది ఇండియన్ సక్సెషన్ యాక్టు యొక్క X పార్టు ప్రకారం పిటిషనర్లు దాఖలు చేసుకొనిన పై నెంబరు పిటిషన్ యున్నూ, సదరు పిటిషన్ దాఖలుచేయుటకు గార్డియన్ వార్డ్సు యాక్టుక్రింద అవసరమగు చర్యలు అవసరము లేకుండా మినహాయించవలసినదిగా పిటిషనర్లు I A 1312/46 క్రింద దాఖలుచేసుకొనిన పిటిషన్ యున్నూ ది 4-1-1947 ఆక్షేపణల నిమిత్తం వాయిదా వేయబడియున్నది. గనుక ఆక్షేపణలు గలవారు సదరు లేదిన పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవలెను.

తెనాలి, 15-11-46. (సం.) పి. విశ్వనాథశాస్త్రి, పిటిషనర్ల తరఫు అడ్వకేటు.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ ఎట్ మెంబరీ, ఇన్ ఎస్టేట్ జూరిస్ డిక్షన్
ఓ. పి. నెం. 315 ఆఫ్ 1946.

దనిపోయిన శ్రీరాజా దామెర సుబ్బాయమ్మ బహదూర్ గారివిల్లు, సామాను విషయంగా పిటిషనరు: శ్రీ రాజా దామెర వెంకట అప్పారావు బహదూర్.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా:- మద్రాసుపట్టణం తాంబరంలో 1946-వ సం॥ ఏప్రిల్ 20-వ తేదీ చనిపోయిన, మద్రాసు మైలాపూరు నివాసస్థులు, జగ్గంపేట ఏ. ఈ డి. యస్టేటు జమీందారిణి అయిన శ్రీ రాజా దామెర సుబ్బాయమ్మ బహదూర్ గారి వీలునాకు యొక్క ఎక్జిక్యూటరు అయిన రాజా దామెర వెంకట అప్పారావు బహదూర్ వారికి మంజూరు చేయవలసినదిగా, మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరువారికి దరఖాస్తు పెట్టుకొనబడినది.

ఆస్తుల మొత్తము విలువ రు 41,755-1-6 లుగాను నికరము విలువ రు 20,648-13-6 లుగాను ప్రమాణము మీద తెలుపబడినది. తే 1946-వ సం॥ డిసెంబరు 17-వ తేదీ.

అండ్ అండ్ పార్ట్రిడ్జ్, పిటిషనరు అటార్నీలు.

ఉబ్బసం మందు

చిత్రకోట రాంపూరులో, 7-1-47 పుట్టబడినది ఒకటొకటాదు రీమరుంచే పుబ్బసం నయమగును కాబట్టి దీనిని ఇంగ్లీషులో వ్రాయబడినది.

Manager, SRI SEWA MANDAL, P.O. CHITRAKOT, U. P.

గంటల పంచాంగం

వ్యయ సం॥ మార్గశిర బ॥ త్రయోదశి శనివారము 1946 సం॥ డిశం 21 శనివారం

శ॥ త్రయోదశి ప 1-7 అమా రా 11 9 వర్జ్యం తె 5 28 ల

బ॥ చతుర్దశి డిశం 22 ఆదివారం

ఆ॥ చతుర్దశి ప 3-58 క్షే రా 2 18 శే వర్జ్యం 7-18 ప.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మార్గశిర బ॥ త్రయోదశి శనివారము

యూనియన్-సంస్థానములు

భారత రాజ్యాంగ ఆశయమును నిర్వచించుచూ పండిత నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానము ను ప్రస్తుతము వాయిదా వేయుట ఉచితమని, డా॥ జయకర్ గారు, సర్ సి. పి. రామస్వామిఅయ్యర్ పట్టువడుచున్నారు. జయకరుగారు తీర్మానాశయములకు అభ్యంతరములు తెలుపలేదు. ముస్లిములీగు పరిషత్తులో పాల్గొనునరకు వాయిదా వేయవలెనని మాత్రమే ఆయన కోరినది. ఈనెల 6 వ తేదీన బ్రిటిషుప్రభుత్వ ప్రకటన ననుసరించి ఇది అవసరమని ఆయన నమ్మకము. వీరి అభ్యంతరము కొంతవరకు ఆలోచనీయమైనదనే చెప్పవచ్చును.

కాని సర్ రామస్వామి అయ్యరుగారి అభ్యంతరము, సంస్థానాధీశుల దృష్ట్యా చెప్పబడినది. అమాత్యపథకము సూచించిన యూనియను బ్రిటిషుఇండియా సంస్థానములు రెండు చేరినదిగా యుండవలెనని నిర్వచింపబడినది. సంస్థానములకు కూడ పరిషత్తులో ప్రాతినిధ్యముండును. ప్రథమమున సంస్థానముల కడుమున ఒక కమిటీ, పరిషత్తులోని బ్రిటిషు ఇండియా ప్రతినిధులతో ఏర్పడిన కమిటీతో రాయబారములు నడుపును. ఉభయుల కమిటీలు పరస్పర సమస్యల విషయమై చర్చలు రాయబారములు జరిపిన పిమ్మట సంస్థానప్రతినిధులు, ఆ ఖరు దశయందు పరిషత్తులో రాజ్యాంగమును నిర్మించుటకొరకు పాల్గొనెదరు. సంస్థానములు పరిషత్తులో పాల్గొనుటకు ఈ పద్ధతిని అమాత్యత్రయము స్థూలముగ సూచించినది.

ఇపుడు నెహ్రూగారి తీర్మానము, ఆ పద్ధతిని త్రోసివేసినదని సర్ రామస్వామిగారి అభ్యంతరము కాదు. ఉభయ రాయబార కమిటీల చర్చకు నిరోధము కలిగినదని కాదు. రాజ్యాంగమును నడపవలసినవారితో నడుపుటకు ఎట్టి ఆటంకము ఉండదని నెహ్రూగారే తమ ఉపన్యాసమున నందు తెలియజేసిరి. సంస్థానాధీశులు కూడ అమాత్యపథకమును ఆమోదించిరి, ఉభయపక్షములు యూనియన్ ప్రభుత్వ మేర్పడుట వల్ల కలిగే సమష్టి సమస్యలను చర్చించుకొని సమాధానపడుటకు ఆటంకములేదు.

అయితే నెహ్రూగారి తీర్మానము, భారత దేశము సర్వస్వతంత్రమైన రిపబ్లికు రాజ్యముగా ఏర్పడవలెనని, ఆ రిపబ్లికను సిద్ధాంతము ననుసరించి భారత భవిష్యత్ రాజ్యాంగము నిర్మింపబడవలెనని, కోరుచున్నది. రిపబ్లికను సిద్ధాంతము ప్రకారము రాజ్యాంగములో "రాజు" అను వాడికి స్థానములేక, రాజ్యాధికారము యావత్తూ ప్రజలయందే వసించియుండును. రిపబ్లికు ప్రభుత్వమును పాశ్చాత్యరచయిత, ఒకరు ఈవిధముగ నిర్వచించెను. "సర్వాధికారము ప్రజాబద్ధమని, వారిలో (ప్రజలలో) చాలా మంది తమ ఓటుద్వారా శాసననిర్మాతలను, ప్రధానరాజ్యాధికారిని, ఎన్నుకొనే సిద్ధాంతము ననుసరించి ఏర్పడే ప్రభుత్వము" రిపబ్లికు ప్రభుత్వము. ఈసిద్ధాంతము ననుసరించి నిర్మింపబడిన అమెరికా రాజ్యాంగము, తన సమాఖ్యలోని, రాష్ట్రములకు అదేసిద్ధాంతము ననుసరించిన రాజ్యాంగము, ఉండునట్లు హామీ ఇచ్చుచున్నది. నెహ్రూగారి తీర్మానము కనుక, ఒక్క బ్రిటిషు ఇండియాకు దాని రాష్ట్రములకు నిర్మింపబడే రాజ్యాంగములకే ఈసిద్ధాంతము ననుసరించి ఏర్పడవలెనన్న, సర్ రామస్వామి అయ్యరుగారు విమర్శించెడివారు కాదు. ట్రావన్కూరు పరిషత్తులో చేరదని చెప్పెడు వారు కాదు. సర్వస్వతంత్రమైన భారతదేశము యొక్క, "ధానిలో ఉన్న భాగములు (Constituent Units) తమ సర్వాధికారములను ప్రజల ద్వారానే పొందుచున్నవి." అని ఉద్ఘాటించుటచేత, సంస్థానాధీశులకు అభ్యంతరకారణమైనది. అమాత్యపథకము సూచించిన యూనియనులోని రాష్ట్రములే గాక, సంస్థానములుకూడ భాగములయినందున సంస్థానాధికారులు నెహ్రూగారి తీర్మానమును విమర్శించుచున్నారు.

ఉభయకమిటీలు చర్చించి సమాధానపడు అవసరము అటులుండగా, భాగముల ఆంతరంగిక రాజ్యాంగమును నిర్ణయించ పరిషత్తుకు అధికారములేదనీ, అసలు సంస్థానాధీశ్వరులకు ఉన్న అధికారములు వారి స్వంతమే గాని, వారి పరిపాలన క్రిందయున్న ప్రజలు ఇచ్చినవి గావనియు, వాదము. దానిని సమర్థించుటకు సర్ రామస్వామి అయ్యరుగారు చట్టబద్ధమైన అనేక నిదర్శనములను పేర్కొనిరి. భారత కేంద్ర ప్రభుత్వము స్వతంత్రమైనప్పటికీ సంస్థానాధీశులపై నున్న బ్రిటిషు సార్వభౌమాధికారము, తిరిగి సంస్థానములకే ప్రాప్తించునని, తాత్కాలిక ప్రభుత్వమునకు అసలే ప్రసక్తిలేదనీ వారభిప్రాయము. రాజు పరిపాలన అనునది భారతీయులకు నూతనము కాదని కూడ వారనుచున్నారు.

వాస్తవికతతో నిమిత్తము లేక, కేవలము వాదములతో సమస్యలు పరిష్కరింపబడిన శ్రీ రామస్వామి అయ్యరుగారి వచనములు అప్రతిహతములని చెప్పవచ్చును. కాని అది జరుగదు. ఎంత కాదని నప్పటికీ సంస్థానాధీశులు ప్రజాభీష్టమును త్రోసివేయజాలరు. నెహ్రూగారి తీర్మానము ప్రజాంగీకారము ననుసరించి, ప్రభుత్వము నడువవలెనని కోరుచున్నది గాని, రేపు సంస్థానాధీశులు తమ సంస్థానములను వదలిపోవలెనని సూచించుటలేదు. వారు కనుక ఇంగ్లండు రాజు వ్యవహరించినట్లు వ్యవహరింప అంగీకరింప వలసియున్నది. ఇంగ్లండులో రాజు కు సిద్ధాంతరీత్యా సర్వాధికారము లున్నవికాని, ఆచరణరీత్యా ప్రజాప్రతినిధుల పరిపాలనకు తలయొగ్గవలసి యున్నది. ఈ భావనతో కనుక, సంస్థాన రాయబార కమిటీ వ్యవహరించిన నెహ్రూ తీర్మానము ఏవిధముగను ఆటంకము కాజాలదు. ఒకరు ప్రాసినట్లు వెనుక రోముప్రభుత్వము రిపబ్లికు గానేయుండి, దాని సామ్రాజ్యములోనున్న ఈజిప్టు రాజు పరిపాలన క్రిందయున్నది.

భారత యూనియను లోని సంస్థానములకు ప్రభువు అధిపతిగా ఉండవచ్చును. సంబంధములు, వ్యవహారములు, ఒడంబడికలు వారి పేరిటనే జరుగవచ్చును. కాని, జరుపునది, మాత్రము ప్రజలు. సంస్థానాధీశ్వరులు, సంస్థానాధీశులు, ప్రజలు ఇచ్చినవి గావనియు, వారి వాదము. దానిని సమర్థించుటకు సర్ రామస్వామి అయ్యరుగారు చట్టబద్ధమైన అనేక నిదర్శనములను పేర్కొనిరి. భారత కేంద్ర ప్రభుత్వము స్వతంత్రమైనప్పటికీ సంస్థానాధీశులపై నున్న బ్రిటిషు సార్వభౌమాధికారము, తిరిగి సంస్థానములకే ప్రాప్తించునని, తాత్కాలిక ప్రభుత్వమునకు అసలే ప్రసక్తిలేదనీ వారభిప్రాయము. రాజు పరిపాలన అనునది భారతీయులకు నూతనము కాదని కూడ వారనుచున్నారు.

వాస్తవికతతో నిమిత్తము లేక, కేవలము వాదములతో సమస్యలు పరిష్కరింపబడిన శ్రీ రామస్వామి అయ్యరుగారి వచనములు అప్రతిహతములని చెప్పవచ్చును. కాని అది జరుగదు. ఎంత కాదని నప్పటికీ సంస్థానాధీశులు ప్రజాభీష్టమును త్రోసివేయజాలరు. నెహ్రూగారి తీర్మానము ప్రజాంగీకారము ననుసరించి, ప్రభుత్వము నడువవలెనని కోరుచున్నది గాని, రేపు సంస్థానాధీశులు తమ సంస్థానములను వదలిపోవలెనని సూచించుటలేదు. వారు కనుక ఇంగ్లండు రాజు వ్యవహరించినట్లు వ్యవహరింప అంగీకరింప వలసియున్నది. ఇంగ్లండులో రాజు కు సిద్ధాంతరీత్యా సర్వాధికారము లున్నవికాని, ఆచరణరీత్యా ప్రజాప్రతినిధుల పరిపాలనకు తలయొగ్గవలసి యున్నది. ఈ భావనతో కనుక, సంస్థాన రాయబార కమిటీ వ్యవహరించిన నెహ్రూ తీర్మానము ఏవిధముగను ఆటంకము కాజాలదు. ఒకరు ప్రాసినట్లు వెనుక రోముప్రభుత్వము రిపబ్లికు గానేయుండి, దాని సామ్రాజ్యములోనున్న ఈజిప్టు రాజు పరిపాలన క్రిందయున్నది.

భారత యూనియను లోని సంస్థానములకు ప్రభువు అధిపతిగా ఉండవచ్చును. సంబంధములు, వ్యవహారములు, ఒడంబడికలు వారి పేరిటనే జరుగవచ్చును. కాని, జరుపునది, మాత్రము ప్రజలు. సంస్థానాధీశ్వరులు, ఈ అంశమును గమనించవలసి యున్నది.

బ్రిటిషు సార్వభౌమత్వము అంతరించుటతో అది తిరిగి తమకే సంక్రమించునన్న వాదముకూడ సత్యమునకు వాస్తవమునకు కూడ దూరమే. ఒకనేళ అలా సంక్రమించిన మరొకమార్గమున యూనియన్ కేంద్రప్రభుత్వమునకు సంక్రమించవలసి యున్నది. బ్రిటిషు ఇండియాపై తమ అధికారము వదలుకొనిన వెంటనే సంస్థానములమీదగల సార్వభౌమత్వాధికారము పోవునని బ్రిటిషువారెందుకు ప్రకటించవలెను. అది తమ స్థానే ఏర్పడిన భారతప్రభుత్వమునకు రావలెననీ, సంస్థానాధీశులు వప్పచెప్పవలెనని వారభిప్రాయము. ట్రావన్కూరును బ్రిటిషువారు ఎప్పుడూ జయించలేదని సర్ రామస్వామిఅయ్యరుగారు అనేక పర్యాయములు ప్రకటించుతూ వచ్చిరి. అయినప్పటికీ బ్రిటిషు సార్వభౌమత్వమును అంగీకరింపక తప్పినది కాదు. దీనికి గత్యంతరము లేదు. వెనుక లార్డు రీడింగు రాజప్రతినిధిగా యున్నపుడు ఈఅంశము నైజాము దృష్టికి తేబడినది. తిరుగాన్కూరు అంతకన్న విచక్షణతో వ్యవహరించుట చేత ఆఅనుభవము చిక్కుటకు అవకాశము లేక పోయినది. భారత యూనియన్ కేంద్ర ప్రభుత్వమునకు బ్రిటిషు ఆధిపత్యము సంక్రమించుటతోపాటు సంస్థానాధీశులపైన సార్వభౌమత్వము కూడ సంక్రమించవలెను. అందువల్ల సంస్థానములు పరిషత్తులో చేరనిరాకరించినప్పటికి యూనియన్ ప్రభుత్వ ఆధిపత్యమునుండి తప్పించుకొనజాలరు.

సర్ అల్లాడి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చాలి అని తీర్మానంలో ఉంది. "ఇందు కొందరు అభ్యంతరం చెప్పున్నారు. రాజులు దైవాంశ సంభూతులనేది మన్యయుగాల నాటి భావం. పాతపడిపోయింది. ప్రపంచంలో ఏ దేశంలో అయినా అది రాజకీయ విశ్వాసంగా లేదనిపిస్తుంది.

"సర్వాధికార సమన్విత స్వతంత్ర రిపబ్లిక్ అనేది భారతప్రజల అభీష్టప్రకటనే, ఆ దేశంలోని వివిధ భాగాల విషయంలో కూడా అధికారం అఖండదేశంలో ప్రజలపైనే ఉండవలసివస్తుంది పరిపాలన యంత్రానికి, అది ప్రజాస్వామికం కానిదయితే లేక రాచరిక విధానం కానిదయితే, అధికారం ప్రజలనుండే రావాలి.

"ఈ తీర్మానములో వర్గాల ప్రస్తావన లేదని అంబేడ్కర్ గారు ఆక్షేపించారు. బ్రిటిషు ఆమాత్య పథకాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే వర్గాల ఏర్పాటు పథకంలోని ప్రధానాంశాలలో ఒకటికాదని స్పష్టం అవుతుంది. ప్రధానాంశాలు ఏమిటి అంటే భారతయూనియనంతా కొందినట్టి ఒక కేంద్రం ఉండాలి. ఆ కేంద్రాధికారం రక్షణా, వైదేశిక వ్యవహారాలు, రవాణా విషయాలకు మాత్రం పరిమితం. మిగిలిన వాటి విషయంలో రాష్ట్రాలకే విశేషాధికారాలు సంక్రమిస్తాయి. సంస్థానాల విషయమూ అంతే, సంస్థానాలు అమాత్యపథక ప్రకారం రాష్ట్రాలుగానే సమితిలో చేరిపోతవి. రాష్ట్రాలు వర్గాలుగా ఏర్పాటుకావడానికి వీలుగానట్టి మరియు ఏమీ ఈతీర్మానంలో లేవు.

జయకర్ గారి "వాయిదా" సూచనను గురించి మాట్లాడుతూ సర్ అల్లాడి ఇతర పార్టీలు వచ్చేవరకూ ఈ పరిషత్తు ఆయోమయ స్థితిలోపడి ఉండాలా అని ప్రశ్నించారు. సంస్థానాలు కొంతకాలం అయిన తరువాత పరిషత్తులో చేరడం అనేది కొంత అసంబద్ధంగానే ఉందన్నారు. కాని అందుకు పరిషత్తుకి బాధ్యతకాదనీ, కనుక పరిషత్తుతీర్మానాన్ని ఆమోదించాలనీ అన్నారు.

అఖిలభారత మహిళాసంఘ అధ్యక్షురాలు శ్రీమతి హన్సా మెహతాగారు మాట్లాడుతూ భారత మహిళాలోకం తీర్మానంపట్ల ఆశాజ్యోతిగా ఉన్నదన్నారు. భవిష్యత్ భారతదేశంలో సమస్థాయేగాక, అందరికీ సమానావకాశాలు లుండగలవని ఈ తీర్మానం హామీ ఇస్తున్నదని చెప్పారు. ప్రత్యేక స్థానాలకుగాని, ప్రత్యేక నియోజకవర్గాలకుగాని, లేక తమకిన్ని స్థానాలుండాలనిగాని భారతమహిళలు ఎన్నడూ కోరియుండలేదన్నారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమత్వాన్నే మహిళాలోకం కోరుతూ ఉన్నదనీ ఆదిలేపంలేని స్త్రీ పురుషుల సహకారం దుస్సాధ్యం అనీ మహన్సా మెహతాగారు ప్రకటించారు. మొత్తం జనాభాలో సగంమంది స్త్రీలే అనీ, స్త్రీల సహకారం లేకుండా దేశంముందుకు సాగలేదనీ హెచ్చరించారు. ఈతీర్మానంలో వివరింపబడిన లక్ష్యాలకు కేవలం కొగితంమీదనే ఊంచక ఆచరణలోకి తెస్తారని ఆశిస్తూ మెహతాగారు తమప్రసంగాన్ని ముగించారు.

సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ గారు తీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. (పీఠప్రసంగం నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడింది.)

షెడ్యూల్డు కాస్టు ప్రతినిధి బి. ఆర్. అంబేడ్కర్ గారు నిమ్నజాతులు హిందువులే అయినా అల్పసంఖ్యాకవర్గమే అనీ, వారికి ప్రత్యేక రక్షణలు ఉండటం అవసరం అనీ అన్నారు. శాసనసభలో తమ జనాభానుబట్టి వారికి ప్రాతినిధ్యముండాలన్నారు. తమ కొక్కరికే అయితే ప్రత్యేక అధిక ప్రాతినిధ్యం అవసరం లేదనీ కాని ఇతరులకలాంటిదైతే తమకూ కావాలనీ అన్నారు. బెంగాల్ సంక్షోభంలో విపరీతంగా నష్టపడినవారు నిమ్నజాతులకు చెందినవారే అన్నారు. బెంగాల్‌ను పాకిస్తాన్‌లో చేర్చాలనే ముస్లిం లీగ్ కోరికను మన్నించడానికి వీలుగాదన్నారు. వర్గీకరణను తమర్జీయులు తీవ్రంగా ప్రతిఘటిస్తారన్నారు. తమ అదుపు ఆజ్ఞలో ఉండితాము చెప్పినట్లు చేసే నిమ్నజాతుల నాయకులను కొందరిని ముస్లిం లీగ్ వారు తయారు చేస్తున్నారని ప్రకటించారు. భారతదేశం స్వతంత్రం కావడాన్ని ప్రపంచంలో ఏశక్తీ నివారించలేదనీ, స్వాతంత్ర్య సంపాదనకు నిమ్నజాతులవారు ఎంతటి త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

బీహార్ ఆది బాసీల ప్రతినిధి జయపాల్‌సింగ్ గారు మూడుకోట్ల కొండజాతి ప్రజలతరఫున తానీ తీర్మానాన్ని సమర్థిస్తున్నానని చెప్పారు. "భారతజాతీయ కాంగ్రెస్ ప్రతిపాదించిందనే కారణంగా దీని తీర్మానాన్ని సమర్థించడంలేదు ఈ తీర్మానంలో తెలిపిన లక్ష్యాలు మనస్సు హృదయాన్ని ఉప్పొంగింప చేయగలవిగా ఉన్నవి కనుక నేనీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

"అరువేలు సంవత్సరాలుగా చోటా నాగపూర్, అస్సాం, మధ్యపరగణాలు, మొదలైన ప్రాంతాల్లో ఉంటున్న అది బాసీలను చాలా అమానుషంగా చూస్తూ వచ్చాడు. సింధునదిలోయ నాగరికత చరిత్రను పరిశీలిస్తే ఈ నాడు ఈ సభలో ఉన్నవారందరూ కూడా తమ తాము తోనుకువచ్చినవారే అనే సంగతి స్పష్టమౌతుంది. ఆది బాసీలు స్వతస్సిద్ధంగా ప్రజాస్వామిక పద్ధతుల ననుసరించువారే కనుక ఈ తీర్మానం వారికి ప్రజాసత్తాకం గురించి కొత్తగా చెప్పగలిగింది ఏమీ లేదు. వారు ప్రత్యేక ప్రయోజనాలను గాని హక్కులనుగాని కోరడం లేదు తమనూ అందరితో సమానంగా చూడవలసిందనే వారు కోరుతూ ఉన్నారు. ఈనాడు హిందూస్తాన్, పాకిస్తాన్ అనీ బాసిస్తాన్ అనేకేకలు వింటున్నాం. ఈ విధంగా కేకలు వేసుకుంటూ పోతే మనం అందరం క్రిస్తాబ్దాలో అంతరించిపోతాం."

డి. పి. ఖైటానుగారు జయకర్ గారి సవరణను ఎదిరించారు. "సభవారు ఈతీర్మానాన్ని ఇప్పుడు ఆమోదిస్తే తరువాత జన్మాప్రభృతులకు కోపంరావచ్చునని జయకర్ గారు అన్నారు. మనం అనేకదఫాలు జిన్నాగారిని రాజీకిరమ్మని ప్రాధేయపడి అడిగాం. జిన్నాగారు వచ్చారా? మనకృషి ఒక్కసారిఅయినా ఫలించిందా? మొన్న మొన్నటిసంగతి మర్చిపోయారా? నెహ్రూ స్వయంగా వెళ్లి కోరారు. కాని నెహ్రూ ఆహ్వానాన్ని తిరస్కరించి రాజకీయ యుద్ధ సమయంలో జనాభీయులను జర్మన్లను ఎదిరించడానికి తనంతటతాను సమ్మతించింది." భారతీయ వనితలు తమ పుత్రులు, సోదరులు, భర్తలు స్వాతంత్ర్యార్జనకై రణరంగానికి ఉరికేటప్పుడు సాధారణ స్త్రీలవలె అప్రవులు రాల్చకూడదనీ వారి ఫోటోలపై మీద తిలకం పెట్టి వీరవనితలవలె వీడ్కోలివ్వాలనీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధించాడు. కాశీవాసులు ఈ సమావేశంలో ఆయనకు 6400 రూ బహూకరించారు. ఇందుకు కృతజ్ఞత తెలుపుతూ, వారు ఇప్పుడు తనకు బహూకరించిన వర్సులోని ప్రతి పైసా రానున్న విప్లవానికే వినియోగించబడుతుందని జయప్రకాశ్ నారాయణ్ గారు అన్నారు.

ఫెడరల్ కోర్టు తీర్పు

(1 వ పేజీ తరువాయి)

కోల్పోజాలవని కొందరిమతం. ఏ రాష్ట్రానికి ఆరాష్ట్రమే తన భవిష్యత్తును నిర్ణయించుకోగల అధికారం వుండితీరాలి. దీన్ని ఎవరూ కాదని అడ్డుపడడానికి వీలుండదు.

ఈపరిస్థితులలో ఫెడరల్ కోర్టు అభిప్రాయాన్ని తీసుకోవడమా మానడమా అనే సందేహం ప్రబలంగా కనిపిస్తున్నది. బ్రిటిషుప్రభుత్వంగాని, ముస్లింలీగుగాని ఫెడరల్ కోర్టు తీర్పుకు బద్ధులమై వుండబోవడం లేదని ప్రకటించి వుండకపోయినట్లయితే, ఈ సమస్యను ఫెడరల్ కోర్టు ఎదుటపెట్టడంలో అర్థమున్నది గాని, ఈ పరిస్థితులలో పెట్టి ప్రయోజన మేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఫెడరల్ కోర్టు ఒక తీర్పును ఇవ్వడానికి సమ్మతించినప్పటికీ, దాని తీర్పును అర్థించినందువల్ల ఉపయోగం ఏమీ లేదంటున్నారు.

బ్రిటిషుప్రభుత్వం ఇప్పటున ఇంత అసందర్భపు ప్రకటనను చేయడంలో ఉద్దేశమేమిటో బోధపడకుండావున్నది.

మే 16 వ తేదీన ఆమాత్యప్రకటన వెలువడిన తర్వాత, ఈ సమస్యనుగురించి చర్చించినప్పటికి; ఫెడరల్ కోర్టు అభిప్రాయాన్ని అంగీకరించబోవడంలేదని గాని, అంగీకరిస్తామనిగాని కాంగ్రెసువారు ఒక్కమాటైనా చెప్పివుండలేదు. పరిస్థితి యథాప్రకారం వున్నట్లయితే, బ్రిటిషువారు ఈ ప్రకటన చేయకుండా వున్నట్లయితే, ఫెడరల్ కోర్టు నిర్ణయాన్ని కాంగ్రెసు ఆమోదించి వుండేదేమో కూడా. ఇప్పటివరకూ జిన్నా ఏమి చెబుతూ వచ్చాడో ఇప్పటికు ఇండియా మంత్రి పెథిక్ లారెన్సు అదే చెబుతున్నాడు.

డిసెంబరు 6-వ తేదీ ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, బ్రిటిషు ప్రభుత్వం ముస్లింలీగు తరఫున పక్షాల్లా పుచ్చుకున్నట్లు స్పష్టపడుతున్నదని కాంగ్రెసు వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఫెడరల్ కోర్టు తీర్పును తీసుకోవలసిన అగత్యమే లేదని వాదిస్తున్నవారు వీరే. డిసెంబరు మొదటివారంలో జరిగిన ఉదంతాన్ని లెక్కచేయకుండా పరిషత్తు తన కార్యక్రమాన్నితను నిర్విఘ్నంగా కొనసాగించడమే ప్రస్తుత కార్యమని వీరి వాదన.

నేటి సాయంత్రం కాంగ్రెసు సభ్యుల పార్టీ సమావేశంలో ఈ సమస్యను అతి సమగ్రంగా పరిశీలించి, చర్చలు జరిపారు. చివరకు ఈ వాదనను బలపరిచేవారిసంఖ్యే పార్టీలో ఎక్కువైంది. తిరిగి 20 తేదీన కూడా ఇదే విషయాన్ని గురించి చర్చించడానికి నిర్ణయించారు. పార్టీసమావేశానికి పూర్వమే రేపు కాంగ్రెసు కార్యవర్గ సమావేశం కూడా జరుగుతున్నది. అందులోనూ ఇదే విషయాన్ని చర్చించుటకే నిర్ణయానికి రావడానికి సంకల్పించారు.

వాయిదా వేసిన ప్రమాదం లేదు

భారతదేశం సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంకావాలని పండిట్ నెహ్రూ ప్రజాపరిషత్తు లక్ష్యాలను నిర్వచిస్తూ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చను జనవరి 20-వ తేదీ పరిషత్సమావేశంలో జరపడానికి నిర్ణయించారు. ఇక రానున్న మూడువాల్లు రోజుల సమావేశాలలోనూ పరిషత్తు సభ్యులు అతి ప్రధానమైన రాష్ట్రీకరణ సమస్యను గురించీ, నిబంధనలను గురించీ పరిశీలించడానికి నిర్ణయించుకున్నారు.

నెహ్రూ తీర్మానంపై చర్చను వచ్చే జనవరి నెలకు వాయిదా వేసినప్పటికీ ప్రమాదమేమీ లేదనే చాలామంది అభిప్రాయపడుతున్నారు. జనవరి నెలలో తిరిగి పరిషత్సమావేశం ప్రారంభమయేసరికి సీన్ పైఖరి ఎలామారుతుందో పూర్తిగా స్పష్టపడడానికి అవకాశంవున్నది.

నెహ్రూ నిర్వచించిన లక్ష్యాలు భారత ప్రజాకోటిలో ఆశిక సంఖ్యాకుల లక్ష్యాలే. అని భారత ప్రజలు చిరకాలం నుంచీ కలలుకంటున్న జాతీయఆకాంక్ష.

బొంబాయికి మద్రాసునుంచి నైన్సు సరాసరి డిశంబరు 22 తేదీనుంచి నడుపనని రైల్వే అధికారులు ప్రకటించివున్నారు.



చల్లగానుండుట ఎట్లు

నీవు ఎంచక్కెడితిలిగి, అలసియున్నప్పుడు, శుభ్రమైన చల్లనివాసనచ్చు తాతావారి ఓడికొలోన్‌ను పరిమళ జలముగా వాడిన, అంతకంటే చల్లనిది, శ్రమతీర్చునదియేమీ లేదు.

1. అప్పుడప్పుడు స్నానమందు కొద్ది చుక్కలను వాడి చూడుము. అది నీకు శక్తి నిచ్చి, హాయిని చేకూర్చునని తెలిసికొనగలవు.

2. శరీరమును చక్కగానుంచుటకుగాను, గుస్తులను ధరించునప్పుడు, క్షౌరము చేసికొనినతరువాత, జేబురుమాలు అత్తరుగా తాతావారి ఓడికొలోన్‌ను వాడుము.

3. నీకచ్చేరిలో ఒకబుడ్డిని ఉంచుము పనిగలిగినతోడన ఏర్పడిన వేడిమివల్లను, శ్రమవల్లను, అలసియున్న నరుటిమీద కొద్ది చుక్కలను వేసిన, విశ్రాంతిని చేకూర్చును.

4. నీవు శుభ్రముగా, చల్లగా ఉండవలెనంటే, ఎల్లప్పుడు ప్రయాణమునందు నీ స్నేహితులవలె తాతావారి ఓడికొలోన్‌ను పరిగణించుము.

ఎల్లప్పుడు నీకు సహకారి

తాతా వారి ఓడికొలోన్

దీ తాతాఆయిల్ మిల్స్ కంపెని, లిమిటెడ్. డి. సి. వారికి వ్రాయండి.

అనుభవ హెూమోపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు, అనుభవ శస్త్రచికిత్సలు వ్రాయబడినవి. ఈ గ్రంథ సహాయముచే ప్రతివారు వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. ఇయ్యది హోమోపతి వైద్య కళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 5/-లు. ద్వితీయముద్రణము.

కొద్ది ప్రతులుమాత్రమే గలవు.

హెూమెూపతి మెడికల్ హాల్,

కింతాడ కోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

త్రిశ్వి నూనె

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మదుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధురమిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మథుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.

మేము నేత నేయుము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు

పడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్

కోంబ్డుయారన్సు - గైరా.

మన సేజంట్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,

మధుర.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరమునకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని రెజిస్ట్రయిలో కంట్రోలు అధికారులకు దరఖాస్తుపెట్టుకొనవలెను.

ప్రకటన

అలిసన్ బ్రదర్స్ రైతుల స్టాండర్డు సైజు, బంగారు ఫ్యాక్టరీలో తయారు చేయబడి, రాగిగా పనిచేయుచున్నవి ఒక్కొకటి రు 360/-లు చొప్పున దొరకును. స్టాకు మితంగా వున్నది. 25% అడ్వాన్సుతో వెంటనే ఆర్డరు పంపుడు. జనరల్ సేల్సు ఏజంట్సు (మద్రాసు) లిమిటెడ్, 289. బ్రాడ్‌వే, మద్రాసు, ఇ. ఇ.

టెండరు

బకింగ్‌హాం కెనాలు మైలు 123/4 నుండి 123/7 వరకు మధ్యవున్న పైదేశపద్దున 15—1—47 నుండి రెండు సంవత్సరములవరకు గల్లలు (Cirithiam shells) యేటికు టెండర్లు కోరబడుచున్నవి. రు 25/-లు డిపాజిటుతో టెండర్లు 5-1-47 తేదీలోగా దిగువ సంతకము చేసినవారికి చేరవలెను.

P. K. JACOB,
Asst. Director of Fisheries
(Marine Biology) West Hill.

శ్రీదేవీ ప్రసన్న ఆరూఢం

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పిక్షపేసి పంపిన నరియైన పుత్తరముంతోటి మీ కవరు పంపుటకు రూ. 2/-లు, సంవత్సర ఫలం రూ. 5/-

సిద్ధాంతి యం. ఆర్. సుబ్బయ్య,
నెల్లూరుపేట, వి. పి. టి.

కావలెను

ఒక డిస్ట్రిక్టు కేటరు, బాయిలర్, యెర్పుపెల్లర్లు వెంటనే కావలెను. యెర్పుపెల్లర్ల ఎరక్షనకు, పనిచేయించుటకు, ఒక మెకానికల్ ఫోర్‌మన్ గూడ కావలెను. అనుభవమున్నవారికి మంచి తీరమివ్వబడును. వివరములకు: బాక్సు నెం. 1909 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

మేహమచ్చలు, సెగ నవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్సు:— క్యాటలాగు ఉచితము.
ఆ. వి. రెడ్డి ప్రొప్రయిటరు,
వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు),
గోపాలపురం, తూ. గో. జిల్లా,
వయా, తణుకు. M. S. M.

గాంధి జోప్యులు

శరీరశక్తి గురించి 5 ప్రశ్నల ఖరీదు రు. 1-0-0 వి. పి. అదనం 0-5-0. జయపరాజయ అద్దయంత్రం. రు. 3. జాతకవరకు రేకు కాలవ్రాయుకాలం వృత్తి తెలుపవలెను. హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. G. M.

అరుపచ్చ కలాబీపూలు - అసాధ్యము. అయితే రెండుకాలకు గొప్ప ఐశ్వర్యం రావడం అసాధ్యం కాదు. సంగతి తెలుసుకోటానికి లిపర్ పూలు లిటిల్ పుష్పవారిని అడగండి. బొంబాయి పరేల్, పరేల్ హౌసులో, ఆర్. ఎం

నల్లగొండ జిల్లా వెళ్లిన బందరు యువకులపైనం

డిటెన్షన్‌లో క్షేమంగా వున్నారని నిజాం పోలీసు అధికారి ప్రకటన

చెన్నపట్నం, డిసెంబరు 20: నిజాం సంస్థానంలోని నల్లగొండజిల్లాలో పైకి పరిపాలన అమలులోవున్నదనీ, ప్రజలు అష్టకష్టాలకు గురిఅవుతున్నారనీ వస్తున్న వార్తలను పురస్కరించుకొని వాస్తవస్థితిగతులు తెలుసుకొనేనిమిత్తం బందరునుంచి వెళ్ళిన భాగవతుల రామారావు, షేక్ మక్దుం, గోవాడ నిరీక్షణరావుగార్లు కొన్ని వూళ్ళుచూసి, చిలపమంట్ల చేరినతర్వాత, వారు ఒకరైతుఇంట్లో నిద్రిస్తూండగా ఒక రాత్రివేళ పోలీసులూ, ఆ గ్రామం దేశముఖు తరపు గూండాలూ ఆఇంటిని ముట్టడించి, ఈ ముగ్గురినీ కొట్టి మక్దుంని కాల్చి ఎక్కడికో తీసుకుపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలతో ఆంధ్రరాష్ట్రం యావత్తూ ఆట్టుడికినట్లు ఉడికిపోతోంది. నిజాం ప్రభుత్వం ఇంత నిరంకుశంగా, అసాధారణంగా, బాధ్యతారహితంగా, ప్రవర్తించడం ఖండనకు పాత్రమయింది.

క్షేమంగా వున్నారట

ఇదిట్లా వుండగా, రామారావు, మక్దుం, నిరీక్షణరావుగార్లు అక్కడికి వెళ్ళిన తర్వాత వారి పూర్వచరిత్ర తెలుసుకొనే నిమిత్తం నిజాం సంస్థానం నుంచి ఒక ప్రత్యేక పోలీసు అధికారి బందరువచ్చినట్లు మా విలేఖరి వ్రాశాడు. మా విలేఖరి ఆ అధికారిని కలుసుకొని ఈ కొట్టివేసంగతీ, కాల్చిన సంగతీ నిజమేనా అని అడగగా అది అబద్ధమనీ, వారిని ఒకచోట డిటెయిన్ చేశారనీ, వారు క్షేమంగా ఉన్నారనీ అతడన్నాడు. కమ్యూనిస్టు కార్యకలాపాలపై నిషేధంవుండగా ఈ ముగ్గురు కమ్యూనిస్టులూ తాము నిజాం ప్రజా సహాయసంఘసభ్యులమని చెప్పుకొంటూ ఆ ప్రదేశాలలో సంచారంచేసి ప్రచారం చేశారని అతడన్నాడు.

నాయకులకు విజ్ఞప్తి

ఇంతకుముందే, ఇట్లా బందరునుంచి వెళ్లినవారి స్థితి ఏమీ తెలియకుండా ఉన్నదనీ, నిజాం సంస్థానంలో సైనిక, పోలీసు, దేశముఖ గూండా నిరంకుశ రాజ్యం విజృంభించి సాగుతున్నదనీ, జోక్యం కలిగించుకోవాలనీ కోరుతూ ప్రకాశంపంతులు, డాక్టర్ పట్టాభి, పండిత హృదయనాథ కుంజ్రూ పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, సర్ మీర్జా ఇస్మాయిల్ గార్లకు తెలివాడ పట్టణ నిజాం మాంధ్ర సహాయక సంఘంవారు టెలిగ్రాములు ఇచ్చారు. ఇంతేగాక, ఈ సంఘంవారు హైదరాబాదు రెసిడెంటు, సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు రామానంద తీర్థ, ప్రధాన మంత్రిగార్లకు కూడా బందరు ప్రజలు ఈ విధంగా ముగ్గురు ప్రతినిధులను నల్లగొండ జిల్లా పంపారనీ, ఘటనచోటట వారిని కొట్టినట్లూ, కాల్చినట్లూ నమ్మకంగా తెలిసిందనీ, వెంటనే జోక్యం చేసుకొని వారిని తిరిగి అప్పగించే ఏర్పాట్లు చేయవలసిందనీ టెలిగ్రాములు ఇచ్చారు. ఈ సందర్భంలో హైదరాబాదు ప్రధాని వద్దకు రాయబారం పెళ్ళడానికి, బందరు వారిని తిరిగి అప్పగించవలసిందనీ, దమననీతిని అరికట్టవలెననీ, నిష్పాక్షిక విచారణ జరపవలెననీ కోరడానికి నిశ్చయించారు.

బందరు నుంచి వెళ్లినవారిపై ఈ అత్యాచారం జరిగిందని తెలియడం తోడనే ఆంధ్రదేశం పలుతావులలో అసమ్మతి సభలు జరిగాయి.

ఎల్లారెడ్డి విజ్ఞప్తి

ఇటీవలే అక్రమసంస్థగా నిర్ణయించబడిన నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు నిజాం ఆంధ్రులు ఈ పోరాటానికి బ్రిటిషు ఇండియా ప్రజలూ, ఇతర సంస్థానాల ప్రజలూ వీలైనన్ని విధాల సహాయం చేయాలనీ, నిజాం సంస్థానంలో మామూలు జీవితం సాగడం లేదనీ, ప్రజలు నిరంకుశ ప్రభుత్వ ఇనపకాళ్ళ కింద నలిగిపోతున్నారనీ, అయినా వారు ఎన్నిబాధలకైనా, ఎంత త్యాగానికైనా సమర్థులనీ, ప్రజోద్యమాలను అణిచివేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదనీ, ఇంతవరకూ 16 గురు హంతకులైనారనీ, 200 మందికి ప్రమాదకరమైన గాయాలు తగిలాయనీ, 800 మందిని అరెస్టుచేశారనీ, ఇంకా 1000 సమనులు అమలు జరుగవలసి వున్నవనీ మొన్న 18-వ ఒక ప్రకటనచేశారు. ఆంధ్రదేశంలో నిజాంమాంధ్ర సహాయ సంఘాలు ఏర్పడి, నిధులు వసూలు అవుతున్నందుకు కృతజ్ఞత వెల్లడించారు.

బందరునుంచి వెళ్లిన వారి ప్రకటన

బందరునుంచి నల్లగొండజిల్లా వాస్తవ స్థితిగతులు తెలుసుకొనడానికి వెళ్లిన భాగవతుల రామారావు, షేక్ మక్దుం, గోవాడ నిరీక్షణరావుగార్లు మొన్న 18 వ తేదీన సూర్యాపేటతాలూకా పాతర్లపాడునుంచి ఈ విధంగా వ్రాశారు: మేము ఈనెల 10 న పర్యటన ప్రారంభించాము. ఇంతవరకూ 6 గ్రామాలు చూశాము. ఇంకా చూస్తాము. ఇంతవరకు చూసినదానినిబట్టి మొట్టమొదట తెప్పవలసిన తేమిటంటే, ఇక్కడి స్థితిగతులు పత్రికా వార్తలవల్ల తెలుస్తున్నదానికంటే దారుణంగా వున్నాయి. దాదాపు అన్ని గ్రామాలలోనూ ప్రజల స్థితి సంస్కృతి పరంగానేమి, సాంఘికంగా నేమి, ఆర్థికంగా నేమి ఒకే విధంగా వున్నాయి సంఘంలో రెండే వర్గాలు. భాగ్యవంతులు జమీందారులు. మధ్యతరగతి అనేదిలేదు. దేశముఖులు, పటేలు, పట్వారీలూ భాగ్యవంతులు కూలీలు, కార్మికులు రైతులు బీదవారు. గ్రామం మొదటివర్గం చేస్తేచేతులకు అధీనమైవుంటుంది.

బాగా విచారించి తెలుసుకొన్నదాన్నిబట్టి మొన్న మొన్నటి వరకూ ప్రజలు దైహికంగానే కాక, మానసికంగా కూడా బానిసలుగా వుంటూ వచ్చారు. ఇటీవలే వారిలో చైతన్యం కలిగింది. తమ హక్కులేమిటో గ్రహించిన తర్వాత వాటిని నిలబెట్టుకొనేందుకు కలిసికట్టుగా కృషి ప్రారంభించారు. సంఘాల ఏర్పరుచుకొన్నారు. దేశముఖులు, పటేలు పట్వారీలూ ప్రజలవద్దనుంచి అక్రమంగా, అన్యాయంగా, బలవంతంగా రాబట్టుకొనే వాటితో పోలిస్తే ప్రజలు ప్రభుత్వానికి కట్టే పన్నులు లెక్కలోకి రావు. ప్రజలు దేశముఖుల, పటేలు పట్వారీల భూములలో ప్రతిఫల రహితంగా పనిచేయాలి. గొల్లలు ఒక్కొక్కరు దేశముఖులతో పటేలు పట్వారీలకూ ఒక్కొక్కరికి ఒక్కొక్క మేకనుఊరికే ఇవ్వాలి. మిగతావారు ధాన్యం, నెయ్యి, కోడిపెట్టలు, కోడినుగ్లూ ఏడాది పొడుగునా ఊరికే సప్లయిచేయాలి. ఇక లంచగొండితనానికి అంతేలేదు. ఇటువంటి ప్రజలు నిరాకరిస్తే వారిని నిర్దాక్షిణ్యంగా కొట్టడం, బరువులు మోయించడం చేసేవారు. ఈ స్థితిగతులలో ప్రజలలో చైతన్యం కలిగి, వారు స్వహక్కులను నిలబెట్టుకొనడానికి కలిసికట్టుగా కృషి ప్రారంభిస్తే ఇన్నాళ్లనుంచీ తాము నిరాఘాటంగా అనుభవిస్తున్న అన్యాయార్జితాలు ఇక ఉండవనీ, తమ ఆటలు సాగవనీ గ్రహించి దేశముఖులూ పటేలు పట్వారీలూ ఈ ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచివేయడానికి పూనుకొన్నారు, కొంతవరకూ నెగ్గారు. ఇందుకు పోలీసూ, సైన్యమూ వారికి తోడ్పడ్డాయి వారు ప్రజలపై లేనిపోని నేరాలు బనాయించారు, ప్రజలు భీకరావహులైనమాట వాస్తవం కాని బలం ఉడగలేదు. ఉద్యమం అణిచివేయబడింది. కాని హతమార్చబడలేదు. మళ్లీ ఏతుజాన అయినా రగులుకొని ప్రజ్వరిల్లవచ్చు.

మొత్తంమీద మాకు ఒక్కవిషయం స్పష్టమయింది. ఈ పోరాటం ప్రభుత్వం మీదకాదు. దేశముఖులు, పటేలు పట్వారీలు వసూలుచేస్తున్న అక్రమ, అన్యాయ వసూళ్ళమీద. మరి వీరికి పోలీసు సైనిక సహాయం ఎందుకు వచ్చిందంటే; గ్రామాలలో వీరు ప్రభుత్వ ఉత్సవ విగ్రహాలు. వీరిని కనక పడతోయడం జరిగిందంటే అది సంస్థాన నిరంకుశ ప్రభుత్వానికే దెబ్బ. కనుకనే ప్రభుత్వం అశాంతి ప్రేరకుల్ని శిక్షిస్తున్నామనే పేరుతో వాస్తవంగా ప్రజా ఉద్యమాన్ని అణిచివేస్తూ దేశముఖులు మొదలైనవారికి మద్దతు చేస్తోంది.

నిజామాంధ్రంలోని మన సోదరులకు మనం జన, ధనరూపకంగా ఎంతో సహాయం చేయవలెనని మేము విన్నవిస్తున్నాము.

వరంగల్లు జిల్లాలో పోలీసు దౌర్జన్యాలు

ఈ నెలలో నిజాంపోలీసు దౌర్జన్యాలు వరంగల్లు జిల్లాకు కూడా వ్యాపించాయి. మొట్టమొదట 5 న దాడి మానుకోట తాలూకా బ్రాహ్మణ కొత్తపల్లి మీద జరిగింది. ఆంధ్ర మహాసభ కార్యకర్త యిన బాపూమియా, బొబ్బరాజ్ గార్లనూ మహిళా సంఘానికి చెందిన శ్రీమతి ప్రియంవదగారినీ అరెస్టు చేశారు. తాలూకా ఆంధ్ర మహాసభ నాయకుడు గోపాలరావుగారి ఇంటి తలుపులు బగలకొట్టి లోపల జొరబడ్డారు. 7 వ తేదీన మళ్లీ పోయి గోపాలరావుగారిని అరెస్టుచేశారు. ఆయన పాదాలమీద కత్తింట్లుతేసి, గుడ్డముట్టి నడవమని నిర్బంధించి, తర్వాత 3 వైళ్ళ దూరానవున్న రామచంద్రాపురానికి ఈడ్చుకుపోయారు. అక్కడ్నించి ఇంకో మైలు మారంలోవున్న నెల్లికోడూరు తీసుకువెళ్లారు.

పాయంకాలం ఆ గ్రామస్థులు 300 మంది గుంపుగావెళ్లి నాయకులను విడుదల చేయమని కోరగా పోలీసులు కాల్పులు జరిపారు. దేశముఖు గూండాలు కత్తి సాము ప్రదర్శన చేశారు. ఎరుకల తిరుపతి అనే వ్యక్తికి దేహమంతటా గాయాలయాయి.

మదరాసు సభ ఖండనము

మదరాసు, డిసెంబరు 20: మదరాసు జిల్లా కాంగ్రెసు సంఘము, ఆంధ్ర మహాసభ సంస్థాన ప్రజాసమితుల సంఘాల యాజమాన్యమున, కె. వి. రెడ్డిగారి అధ్యక్షతన గోఖలేహాలులో నిన్న సాయంకాలం జరిగిన బహిరంగ సభయందు నల్లగొండ జిల్లాయందు యితరచోట్లను హైదరాబాదు సంస్థానంలో పోలీసులు జరుపుచున్న దుర్మార్గములు నిరసించుచు, యీ రాష్ట్రం నుండిపోయిన సోహార్ద్ర విచారణ సంఘ సభ్యులపై తుపాకులు కాల్పుట, మున్నగు చర్యలను నిరసించుచు తీర్మానించబడెను. కాంగ్రెసు మంత్రివర్గంవారు, హైదరాబాదు వెడలిన సౌహార్ద్ర సంఘ సభ్యులను పూచీపడి తెప్పించాలని కోరుచు వేరొక తీర్మానం చేయబడెను. వెడలినవారేమయిరో యిప్పటికి తెలియదనియు, అందోకడు (ముస్లిములా విద్యార్థి) తుపాకి కాల్పులతో చనిపోయెననియు తీర్మానం ప్రతిపాదించిన కం. సత్యనారాయణగారు తెలిపిరి. హైదరాబాదులో ఏమి జరుగుచున్నదో బయటకు తెలియడం లేదని గద్దె రంగయ్యనాయుడుగారు రనిరి. బయలు మున్న జాతీయనాయకులు హైదరాబాదు ప్రభుత్వ అన్యాయాల గూర్చి ఏమి శ్రద్ధ వహించలేదని పున్నయ్యశాస్త్రిగారు రనిరి. పరశురామ జలానందు, పి. రామకృష్ణరావుగార్లుపన్యసించిన పిమ్మట తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించబడెను. డా॥ కె. వి. స్వామిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

పరిశ్రమలపట్ల ప్రభుత్వవైఖరి

చెన్నపురి, డిసెంబరు 19: ఎగ్మూరు మునర్వాహాలులో నిన్న సాయంకాలం ఒకసభలో ఉపన్యసిస్తూ, మద్రాసు ప్రభుత్వపు సరఫరాశాఖామంత్రి శ్రీ ఆర్ రాఘవమేనన్‌గారు రాష్ట్రప్రభుత్వ వైఖరిని వివరీకరించారు. డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు-పరిశ్రమలను ప్రభుత్వపరం చేసేవిధానం, ఆవశ్యకతలను పరిచి ఉపన్యసించారు.

మంత్రి శ్రీరాఘవమేనన్‌గారు ఇలా అన్నారు:

నేటి వాణిజ్యవిధానం అమానవీయంగా వుంది. ప్రజాసామాన్యం అవసరాలను తోసిపుచ్చి వర్తకులు దేశానికి అర్థికంగా అరిష్టం తెస్తున్నప్పటికీ, దేశంలో అత్యవసర వస్తువుల ఉత్పత్తి పంపకాలను, అవసర పరిశ్రమలను ప్రభుత్వం పరిపరుచుకోవాలి.

భారతదేశమంటి విస్తారమైన ఉపఖండంలో, సమాజసంపత్తి ఎంతవున్నా పరిశ్రమల వ్యాప్తిని, అవసరవస్తువుల వాణిజ్యాన్ని ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలి.

కేవలం భారీ పరిశ్రమల వ్యాప్తివల్ల అనేకమంది ప్రజలు నిరుద్యోగులవుతున్నారు.

పరిశ్రమపట్ల మద్రాసు ప్రభుత్వ వైఖరిపై విమర్శలు ఆలోచితం వున్నాయి. మన దేశంలోని సాలీలందరికీ ఉద్యోగం ఇచ్చి పరిశ్రమలను స్థాపించబూనడం అవివేకం. అందువల్ల ప్రజాకోటి హితానికై కొన్ని పరిశ్రమల వ్యాప్తిని పరిమితం చెయ్యవలసి వస్తుంది.

మోటారు ట్రాన్స్‌పోర్టును ప్రభుత్వపరం చేసుకోడానికి యోచిస్తున్నదని చెప్పుతూ మంత్రిగారు ఇలా అన్నారు: చెన్నపురంలో కొందరు బస్సు కంపెనీలవారు మద్రాసు ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నారు. కాని ప్రభుత్వం జంకదు. ఎందువల్లనంటే బస్సు కంపెనీలలో నియమితులైన కార్మికులు, ప్రజలు ప్రభుత్వపక్షాన వున్నారు. ప్రభుత్వం ఏదిచేసినా ప్రజల మేలుకోసమే కంపెనీకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇస్తున్నదంటే, ఆ ధనం ప్రజలది, కార్మికులది. అందువల్ల కంపెనీలు ప్రభుత్వంతో సహకారం చేస్తేగాని వారికి నష్టం కలుగకుండు.

తరువాత సరఫరాలలో వివిధశాఖల సహకారాన్ని గురించి ఉపన్యసించారు.

రోడ్లపై జిల్లాబోర్డుల అధికారుల విషయమై, మోటారు ట్రాన్స్‌పోర్టుపై ప్రభుత్వం చేసుకునే విషయమై ప్రభుత్వం త్వరలో చర్చించుదమని చెప్పారు.



ఫారము నెం. 16 యు.

టవున్ ప్లానింగు ఆక్టు శెక్షను 12 నం అనుసరించి నోటిఫికేషను ప్రకటన

1933-వ సం॥ రం మదరాసు టవును ప్లానింగు రూలు 49 ననుసరించి, యీ దిగువ పద్దుపరించిన నోటిఫికేషను శ్రీ మదరాసు లోకల్ గవర్నమెంటువారి చే ఫోర్టు సెంటు జార్జి గెజెటులో 28—1—1945 తేదీన ప్రకటించబడింది.

నోటిఫికేషను

సర్వరాయపేట మునిసిపాలిటీలో యీ క్రింద పుదహరించిన ప్రదేశములకు నిమ్న టవును ప్లానింగు స్కీములను తయారుచేసి ప్రకటనచేసి మదరాసు ప్రావిన్సులో గవర్నమెంటువారి మంజూరు నిమిత్తము 31—12—46 తేదీ లోపల పంపవలసిన దని 1920 సం॥ రం మదరాసు టవును ప్లానింగు ఆక్టు 12 శెక్షన్ క్రింద ఘనతరహించిన మదరాసు గవర్నరుగారు సర్వరాయపేట మునిసిపల్ కవున్సిలువారిని కోరుచూ ఫోర్టు సెంటు జార్జి గెజెటులో చేయించిన ప్రకటన:—

(1) పట్టణపశ్చిమాభివృద్ధి టవును ప్లానింగు స్కీము—పడమటి అభివృద్ధి

ఎల్లలు:— ఉత్తరం:- పల్నాడు రోడ్డు.
తూర్పు:- రాపిపాటివారి బజారునూ, రైల్వే ఫీడరు రోడ్డునూ, రైల్వే కాంపౌండునూ.
దక్షిణం:- రైల్వే కాంపౌండు.
పడమర:- మునిసిపల్ సరిహద్దు.

పరిమితి:- మొత్తము విస్తీర్ణము యు 216.39 సెంట్లు.

వార్డు నెం 4 రు బ్లాకు నెం 10 రు-టవున్ సర్వే నెం 784 లగాయతు 766 వరకు.
,, ,, 26 రు- ,, 1763 లగాయతు 1771 వరకు.
,, ,, 27 రు- ,, 1778 లగాయతు 1779 వరకు.

(2) పట్టణదక్షిణాభివృద్ధి టవును ప్లానింగు స్కీము—దక్షిణాభివృద్ధి

ఎల్లలు. ఉత్తరము: యమ్. అండ్ యస్. యమ్. రైల్వే.
తూర్పు: వినకొండ రోడ్డు.
దక్షిణం } మునిసిపలు సరిహద్దు
పడమర }

పరిమితి:- మొత్తము విస్తీర్ణము:- యు 220.08 సెంట్లు.

వార్డు నెం 4 రు బ్లాకు నెం 26 రు- టవున్ సర్వే నెం 1738 లగాయతు 1755, 2267, 2270, 2275, మరియు 2276.
,, ,, నెం 27 రు- 1782 లగాయతు 1787 (1784 మినహా)
,, ,, నెం 28 రు- 1789 లగాయతు 1809 వరకు.

వార్డు నెం 3 రు, బ్లాకు నెం 25 రు టవున్ సర్వే నెం 1515 లగాయతు 1522, 1730 మరియు 1544.

వార్డు నెం 3 రు, బ్లాకు 26 రు టవున్ సర్వే నెం 1545 లగాయతు 1547 వరకు 1550 లగాయతు 1555 వరకు.

(2) మదరాసు టవును ప్లానింగు ఆక్టు 17 శెక్షను ప్రకారము యీ పైన పేర్కొనబడిన ప్రదేశములలో మునిసిపల్ కవున్సిలుయొక్క గాని యితర బాధ్యతాయుతమైన అధికారులవల్ల గాని అనుమతి తీసికొనక యిండ్లు కట్టుట లేక యే విధమైన కంట్రాక్టుల నమలుపరచుట చేయరాదు.

(3) టవును ప్లానింగు స్కీము తయారుచేసినందువలన యే ఆస్తికైనా ధర పెరిగినప్పుడున్న, లేక ధర పెరుగుటకు అవకాశము కలిగినప్పుడున్న అట్టి ఆస్తి భాగమందు దగ్గరనుండి 14 శెక్షనుక్రింద స్కీమును శాంక్షను చేయుచూ గవర్నమెంటువారు ప్రకటనచేసిన దరిమిలా స్కీములో నిర్ణయించిన సంవత్సరములకు నిర్ణయింపబడిన రేటు ప్రకారము బెటర్‌మెంటు కంట్రిబ్యూషను వసూలుచేయుటకు మునిసిపల్ కవున్సిలువారు టవును ప్లానింగు ఆక్టు 23 శెక్షనుక్రింద అధికారము కలిగియున్నారు. అట్టి బెటర్‌మెంటు కంట్రిబ్యూషను సదరు ఆస్తిమీద గవర్నమెంటువారికి చెల్లించవలసిన ల్యాండు రెవిన్యూ చెల్లుకు తోడబడి సదరు ఆస్తిమీద సె 25 (1) ను ప్రకారము ఫస్టు చార్జీగా చెల్లించవలసియుండును. సదరు కంట్రిబ్యూషను సంవత్సరమునకు నిర్ణయింపబడిన మొత్తములో సగముకంటున అర్ధసంవత్సరపు కిస్తీలలో చెల్లించవలసియుండును.

(4) టవును ప్లానింగు రూల్సులో 16 రూలుక్రింద:—

(1) బెటర్‌మెంటు కంట్రిబ్యూషను చెల్లించవలసిన యే ఆస్తిమీద హక్కుకైనను అది చెల్లించవలసిన వారివద్దనుండి మరియొకరికి దఖలుకొనబడినప్పుడు, అట్టి దఖలుపొందినవారున్నూ, దఖలుపొందినవారున్నూ, దస్తావేజు వ్రాసియిచ్చిన తరువాత, లేక దస్తావేజు రిజిస్టరు అయిన తరువాత లేక దస్తావేజు వ్రాయని పక్షమున సదరు ఆస్తిని స్వాధీనపర్చిన తరువాత మూడు రోజులలోపుగా మునిసిపాలిటీ యెగ్జిక్యూటివ్ అధారిటీవారికి అట్టి దఖలు విషయమై నోటీసు యివ్వవలెను.

(2) పైన పుదహరించిన బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ చెల్లించవలసిన యెడ్లైనను మరణించిన సందర్భమున, చనిపోయినవారి హక్కు సంక్రమించినవారు అట్లు సంక్రమించే సమయమై మొదటివారు మరణించిన ఒక సంవత్సరములోగా మునిసిపల్ యెగ్జిక్యూటివ్ అధికారికి నోటీసు యివ్వవలెను.

(3) ఈ రూలుక్రింద యివ్వవలసిన నోటీసు యెగ్జిక్యూటివ్ అధారిటీవారిచేత నిర్ణయించబడిన నమూనాలో నుండవలయును. అట్లు ఆస్తి సంక్రమించినవారు అవసరమైనయెడల వారసత్వము రుజువుచేయదగిన దస్తావేజులను మునిసిపల్ యెగ్జిక్యూటివ్ వారి సమక్షమున దాఖలుచేయవలసియుండును.

(4) మునిసిపల్ యెగ్జిక్యూటివ్ అధారిటీవారికి నోటీసు యివ్వకుండా పైన చెప్పబడిన విధముగా ఆస్తిని దఖలుపరచిన ప్రతివారులకు అట్టి నోటీసు యిచ్చువరకు లేక అట్టి దఖలు మునిసిపల్ రిజిస్టర్లలో నమోదు అనువరకును సదరు ఆస్తిమీద యివ్వదగిన బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ యిచ్చుటకు బాధ్యులగుటయే గాక యితర పెనాల్టీలకు కూడ బాధ్యులగుదురు. ఈ రూలులో చెప్పబడిన విషయములు యేవియూ బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ చెల్లించుటలో దఖలు పొందినవారికి గల బాధ్యతను గాని శెక్షన్ 25 (1) క్రింద కవున్సిలువారికి ఆస్తిమీద ఫస్టు చార్జీగా వసూలు చేసుకొనే అధికారమును బాధించవేరవు.

సర్వరాయపేట.
16—12—1946.

పి. వెంకటరమణయ్య,
కమీషనరు.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరఫున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన వరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెస్‌ప్లనేడ్, మద్రాసు.

కాలిమీద పుండ్లచే బాధపడకుడు

జాంబక్ బాధను పోగొట్టి గారడీలాగున మాన్పును.

జాంబక్ బాధను రొట్లా మాన్పినదా, వ్రణములనుంచి రక్తము కారుట యిట్లు పోగొట్టినదా యని మీ రాశ్చర్యపోవుదురు. మీరు చేయునదల్లా, జాంబక్ బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని శుద్ధపర్చిన మూలికల నూనెలు త్వరగా చర్మము లోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.

ఏజంట్లు:— దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వుకలియ లేదు.

ఉచితము ఉచితము



ఆటోమటిక్ ఆరుగుళ్ల పిస్తోలు లైసెన్సు అవసరం లేదు.

నాటకాలు, సినీమాలు, అపాయ సమయములలో దొంగలను భయపెట్టటానికి మంచి వుపయోగకరము. ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది. సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిస్కు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ ఆక్సిడైజ్డు సెం. 665 రు, రు 10/-అదనము రు 1/2/-లు ప్రతిఆర్డరుతో రివాల్వరు నూనెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 7(2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P B 61 (LAHORE)

జ్యూపిటర్ జనరల్
ఇన్‌స్యూరెన్సుకంపెనీ లిమిటెడ్.

హెడ్డాఫీసు: బ్యాంకుస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి 1.

27 సంవత్సరములు యుద్ధము, ఆర్థికమాంద్యము, దారుణములైన అంటురోగములు మొదలగు గడ్డు సంవత్సరాలనుండా జ్యూపిటర్ జనరల్ వేలకొలది కుటుంబాలకూ, వ్యాపారస్థులకూ, ఆస్థిమంతులకూ నమ్మకమై సమయోచితమైన సేవచేసియున్నది. ఇన్‌స్యూరెన్సుశాఖలో అన్నివిధములైన వానిని చేయుచూ క్రమక్రమముగా తలఎత్తుకొని నేటికి భారతదేశపు భీమాకంపెనీలలో సాటిలేని స్థానము నాక్రమించియున్నది.

చైర్మన్: Dr. Sir Rm. అలగప్పచెట్టియార్, Kt., M. A. D. Litt., LL. D., Bar-at-law.

మొత్తము ఆస్తులు రూ. 1½ కోట్లకు మించియున్నవి. చెల్లింపబడిన క్లెయిములు రూ. 2½ కోట్లకు మించియున్నవి. జీవితం, అగ్ని, నౌకా, కార్మికుల పరిహారం, మోటార్, దేహాపాయం, వ్యాధి, ఆకాశయానం, చౌర్యం, పశువులు, లిఫ్ట్, నగైరా భీమా వ్యాపారము చేయును.

మద్రాసు ఆఫీసు : జ్యూపిటర్ హౌస్, 167, బ్రాడ్వే.

LTD. 141-XII-అ క్ష LEVER BROTHERS (INDIA) LIMITED

చీరాల రైలుస్టేషనులో అల్లరి ఉదంతం

26 మందిపై చార్జిషీట్

చీరాల, డిసెంబరు 17: చీరాల రైల్వేస్టేషనులో గతమాసములో జరిగిన అల్లరి సందర్భములో దర్యాప్తు ఫలితముగా 26 మందిమీద పోలీసువారు రెండు చార్జిషీటులు ఈవూరి సబ్‌మేజస్ట్రేటు కోర్టులో దాఖలు చేసినారు. 26 మంది ముద్దాయిలలో 13 మంది హైస్కూలువిద్యార్థులు. 13 మంది కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు. ఒక చార్జిషీట్ సి. యల్. నారాయణగారు తదితర 20 మందిమీదనున్నూ మరియొక చార్జిషీటు బి. యల్. అగస్టిన్ మరి 9 మందిమీదనున్నూ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ ఈనెల 21 వ తారీఖుకు వాయిదాపడింది. ఇంకా ఇద్దరు విద్యార్థులు, నలుగురు కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు అరెస్టు కావలసియున్నారు. వారు దొరకలేదట. తతిమ్మావారు అరెస్టుఅయి రిమాండులో యున్నారు. 23 మంది విద్యార్థులకు 13 మందిమీదనే చార్జిషీట్ పెట్టారు.

కమ్యూనిస్టులకు జామీను నిరాకరణ

అరెస్టుఅయిన సి. యల్. నారాయణ మొదలైన పదిమంది కమ్యూనిస్టులను జామీనుమీద విడుదలచేయమని కోరుచూ, వారితరఫున బాపట్ల న్యాయవాది శ్రీయుత బి. యన్. రామారావుగారు ఈవూరి సబ్‌మేజస్ట్రేటువారికోర్టులో గత గురువారం నాడు పిటిషనును దాఖలుచేశారు. ప్రాసిక్యూషన్ తరఫున ఈ వూరిపోలీసుసర్కిలు ఇన్‌స్పెక్టరు జనాబ్ మహ్మద్ ఇబ్రాహీం సాహెబుగారు హాజరై ముద్దాయిలను జామీనుమీద విడుదలచేయుటకు ఆక్షేపణ తెలిపారు.

మేజస్ట్రేటు యం. అమీరహ్మద్ సాహెబుగారు ఉభయవాదములు విని ముద్దాయిలను జామీనుమీద విడుదలచేయుటకు వీలులేదని చెప్పుచూ ముద్దాయిల పిటిషనును నిరాకరించుచూ ఆనాడే వుత్తరువులు చేశారు.

ఫుడ్‌కమిటీ అధ్యక్షునికి తేనేటి విందు

శ్రీ రావుల దేవేంద్రనాథం పంతులుగారు చీరాల రేవరేసు సహాయసంఘమునకు అధ్యక్షునిగా ఎన్నిక అయినదున వారి గౌరవార్థం మిత్రబృందము తేనేటి విందు చేశారు. విందుకు పలువురుపౌరులు పాల్గొన్నారు. విందు అనంతరం సభలో పలువురు మిత్రులు దేవేంద్రనాథంగారు ప్రజలకు చేయవలసిన సేవనుగూర్చి మాట్లాడినారు. దేవేంద్రనాథంగారు జవాబు యిస్తూ వారికి అందరు సహకారము చేయాలని కోరారు.

వర్తకుల హరతాళ్

ప్రభుత్వంవారు ఏర్పాటు చేయనున్న ఉత్పత్తి వినియోగదారుల సహకారసంఘములు, రేవు వ్యాపారమునకు గొడ్డలిపెట్టు అని అసమ్మతి తెల్పుటకు ఈ వూరిలో వర్తకులు గత మంగళవారంనాడు గుడ్డల కొట్లు అన్నియు మూసివేసి హరతాళ్ చేశారు. చీరాల టెక్స్‌టైల్ ఫెడరేషను యాజమాన్యమున, చీరాల రిటైల్ క్లాత్ డీలర్స్ సంఘ యాజమాన్యమున జరిగిన పహిరంగ సభలలో పలువురు వర్తకులు ఉపన్యసించుచూ ప్రభుత్వ విధానమును నిరసించుచూ వారి సంకల్పమును విరమించుకోమని కోరారు. లేనిచో మద్యపాన నిషేధ సందర్భమున దుకాణదారులకు చేసిన వడతివలె వర్తకులకుకూడ మరి వేరే ఉపాధి ఏర్పాటు చేయవలెనని కోరారు. పై విషయములను తెల్పుచూ రెండు సంఘాలవారు తీర్మానములుచేసి ప్రభుత్వము వారికి పంపారు. స్వ వి.

పరదప్రదేశాలలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పర్యటన

బెజవాడ, డిసెంబరు 16: ఇటీవల సంభవించిన వరదలవల్ల నష్టపడిన నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లా ప్రాంతములలోను, కర్నూలుజిల్లాలోను పర్యటనచేసి, ప్రజల కష్ట, నష్టములను స్వయముగా తెలుసుకొని వరదబాధితుల సహాయకార్య కలాపముల గురించి స్థానిక కాంగ్రెసు వారులతో చర్చించి, అవసర సూచనలు సంగటకు, యిత్తరయేర్పాట్లు చేయించుటకు గాను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు యీ క్రింది కార్యక్రమం ప్రకారం ఆయా జిల్లాలలో పర్యటనచేస్తారు.

డిసెంబరు 20, 21 నెల్లూరుజిల్లా, 22, 23 చిత్తూరుజిల్లా, 24 నుండి 29 కడప జిల్లా, 30 నుండి జనవరి 3 కడపజిల్లా.

కావున యిప్పటినుంచే అన్ని కాంగ్రెసు సంఘాలు, సోదరసంఘాలు తమ తమ ప్రాంతములలో సంభవించిన నష్టం వివరాలు, జరగనున్న సహాయ కార్యక్రమం వివరాలు ప్రజలఅవసరాలు గురించి నివేదికలు తయారుచేసి వారికందజేయవలెను. పర్యటన కార్యక్రమంవివరాలు ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాలు నిర్ణయించును.

డోల ఆలయంలో హరిజన ప్రవేశం

గాంధిజీ సందేశం

విశాఖపట్నం, డిసెంబరు 17: నర్సన్నపేట తాలూకా డోలగ్రామంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో మొన్నను హరిజనులకు ప్రవేశమిచ్చారు. కోవెల ధర్మకర్తలు డోలా అప్పలనాయుడు. నారన్నాయుడు. తా. కాం. అధ్యక్షుడు శిల్లా రాజులుగెడ్డిగార్లు ఆధ్వర్యం వహించారు.

ఈ సందర్భంలో గాంధిజీ ఏటువంటి విధి నిషేధాలూ లేకుండా శాశ్వతంగా ప్రవేశమిస్తున్నారని నమ్ముతున్నాను' అని సందేశం పంపారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో త్రిపురాన హరిహరరావు, కొత్తపల్లి పున్నయ్య, కప్పగంతుల సుబ్బారావు, సాకేటి గురువులు, త్రిపురాన రాఘవదాసుగార్లు హరిజనోద్ధరణకు మార్గాలూ, సనాతన ధర్మాలూ విశదీకరిస్తూ ఉపన్యసించారు.

దేవాలయ ప్రవేశదినం

బి. యన్. మూర్తిగారి విజ్ఞప్తి

చెన్నపురి, డిసెంబరు 19: డిసెంబరు 24 వ తేదీన ఆంధ్రదేశం అంతటా హరిజనదేవాలయ ప్రవేశదినం జరపడానికి ఆంధ్ర హరిజన సేవకసంఘంవారు నిశ్చయించినట్లు, సంఘాధ్యక్షులు శ్రీ బి. యన్. మూర్తిగారు ప్రకటిస్తున్నారు. ఆరోజున భజనలు, ఊరేగింపులు, వివిధవర్గాలవారందరూ కలిసి విందులు జరపాలని శ్రీమూర్తిగారు ఆంధ్రదేశానికి విజ్ఞప్తిచేస్తున్నారు. బహిరంగసభలు జరిపి, హరిజన దేవాలయ ప్రవేశానికి శాసనం చెయ్యవలసిందిగా కోరుతూ, తీర్మానాలను ప్రభుత్వానికీ, ఆంధ్ర హరిజనసేవకసంఘ కార్యాయానికీ పంపవలసిందనికూడా కోరారు.

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసువిజ్ఞప్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారు ఈనెల 24 తేది దేవాలయ హరిజన ప్రవేశ దినోత్సవంగా పరిగణించవలెననీ, చేసిన ప్రకటనకు మేమెంతయో ఆమోదిస్తున్నాము. మానవ సహజమైన జన్మహక్కు మానవ మాత్రులైన హరిజనులకు లేకపోవడం దురదృష్టకరమైనదనుట సమస్తభూతదయకూడా మానవసంఘంలో విహరించడానికి స్వేచ్ఛ వున్నది. సర్వజీవకోటికికూడా ఈశ్వర సన్నిధిని నివసించడానికి హక్కువున్నది. సర్వాంతర్యామియైన భగవంతుని హృదయంలో వున్న అధికారం మానవ నిర్మితమైన మట్టిగోడల్లోను, శిలాగ్రహాలయందు ప్రవేశంలేదని కోవడం చాలా పొరపాటు. భగవంతునిఎదుట అగ్రజులు, అంత్యజులు అనుకోవడం అంతకన్నానగుచాటు, ప్రేమకు, ధర్మానికి సర్వత్రా చోటులేనతనుమతమేకాదు. బహిరంగస్థలాలు, ధర్మసంస్థలు అన్నిటిలోను మానవ సామాన్యమైన హక్కు హరిజనులకు విధిగా ఉండాలి. 'హరిజనాభ్యుదయం' పూజ్య బాపూజీ తపోలక్ష్యాలలో మొదటిది కాంగ్రెసుముఖ్యసూత్రాలలో ఒకటి. హరిజన దేవాలయ ప్రవేశానికి జాతీయ ప్రభుత్వం వెంటనే శాసనాలు చేయవచ్చును. కాని హృదయాలకు శాసనాల కంటె సంస్కారం అవసరము. మందులతో కరగిపోనిక్రిమికాలకు శస్త్రచికిత్సఅవసరమైనట్లే ప్రచారంతో మెత్తపడని హృదయాలకి న్యాయచట్టము తప్పని సరి అయితే చూడవచ్చును. కాని నిర్బంధ శాసనం అవసరం లేకుండా స్వేచ్ఛగానే ఈ ఉద్యోగం కలుగుతున్నదని, శీఘ్రంలోనే దేశం అంతటా దేవాలయ హరిజన ప్రవేశం సులభ సాధ్యం అవుతుందని ఆశించవచ్చును. హరిజన ప్రవేశం అయిన దేవాలయాల్లో హరిజనులు నిత్యము పోతూ, తమ హక్కుకు 'నిలువ' శాశ్వతత్వము స్థిరపరచుచూ భావి సులభం చేయవలెనని, హరిజన శ్రేయోభిలాషులందరు కూడా కలిసి వెళ్లు తూ ప్రోత్సాహము ప్రబోధము చేయవలెనని కోరుతున్నాము. తిరుపతి దేవాలయప్రవేశము ఆలోచనల్లోనూ, రాయబారాల్లోను వున్నదని వినుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము. తిరువతి శ్రీరంగం మొదలయిన పెద్దదేవాలయాల్లో హరిజన ప్రవేశము కలిగితే ఈ సమస్య అత్యంత సులభమయిపోతుంది.

కాన దేశభక్తులు, ప్రజాసేవకులు అయిన స్త్రీలు, పురుషులు అందరూకూడా శ్రద్ధతో దీక్షపూని తమ ప్రచారంచేసి 24 వ తేదీ సర్వత్రా దేవాలయ హరిజన ప్రవేశం జరుగుటకు సర్వవిధాల ప్రోత్సాహంతో కృషి చేయవలెననియూ, ప్రజలందరూ సానుభూతితో తోడ్పడవలెననియూ విన్నవిస్తున్నాము.

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు, సంఘము.



క్రొత్తకారులలో ఎన్నిటికి ఫయర్ స్టోన్ టైరులు అమర్చబడినవో మీరు కనిపెట్టితిరా?

'గం-డిప్డ' టైర్లు, ఎక్కువభద్రత, యిబ్బందిలేకుండ హెచ్చుమైలేజి యిచ్చునని కార్ యజమానులు అనుభవముతో తెలిసికొన్నారు.

Firestone

ఫయర్ స్టోన్

ఇదియొక్క టే గం-డిప్డ టైరు.



అనేకసంవత్సరాలుగా భారతనారీమణులకు విశ్వసనీయంగా సేవచేసి, లోధ్ర వృత్తిగా ఆధరపడదగిన గర్భాశయబేధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోధ్రను వాడితే మంచి ఆరోగ్యమూ, బలమూచేకూరుతవి.

కేసరికుటీరము, లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, సైజామ్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు
తమిళనాడులకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, సికింద్రాబాదు—బెజవాడ—మధురై.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని
బాట్లివాలా ఏగ్‌మిక్‌శ్చర్ మరియు మాత్రలు
వాడుడు. ఐ. ఎం. ఎస్. డాక్టర్లనే శిఫారసుచేయబడినది. తెమిస్టులవద్దను, పరుకులదుకాణములోను దొరకును. హోల్ సెల్లింగ్ ఏజంట్లు:—
P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY, 2. TEL. ADD. LIGATUR.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు



..."సిజర్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవా రందరికి అవి సంవత్సరాలనుండి అత్యంతప్రియంగా వున్నవి —"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును."

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్ని స్థానికముగాగాని రాష్ట్రీయముగాగాని పన్ను అమలు వున్నచోట అదనపు పన్ను.

WILLS'S
SCISSORS CIGARETTES

S/131

అన్నిరకముల లిచ్చిర్ డ్రామ రంగులు
మావద్ద ఇప్పుడే వచ్చినవి.

గ్రేజ్ పెయింట్లు 1, 1½, 2, 2½, 3, 3½, 4, 4½, 5, 6, 7, 8, 9, 12, 20	ఒక్కొక్కటి	0–12–0
క్యారమిన్ 1,2,3,4	ఒక్కొక్కటి	0–12–0
లైన్నర్ అన్నిచాయలలో	,,	0–9–0
కోస్‌ఫుట్టి	ఒక్కొక్కటి	1–12–0
స్ప్లిట్‌గమ్సు	,,	1–8–0
స్టేజి పౌడరు	,,	2–13–0
స్పాట్ లైట్ పెన్సిలు	,,	0–14–0
క్రీమ్ హెయిర్	అడుగు 1-కి	1–2–0

పోకు అమ్మకపు ధరలజాబితాకు వ్రాయండు.

Sole Agents & Distributors:-
K. NATHAMUNI & SONS,
168 China Bazaar Road, MADRAS.

ఉబ్బసము

"చిత్రకోట్ ఆశ్రమా రిపింగు బూటీ." ఉబ్బసమును ఒక్క హెూదుతో కుదుర్చును. 7-1-47 పూర్తివరకు తీసుకోవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండు.
Manager. MAHATMA NAGA BABA, Curved Ashram, P. O. CHITRAKOT, U.P